# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శుక్రవారం 22 నవంబర్ 2024

Digital Edition




## రాయలసీమని అభివృద్ధి చేస్తాం

ప్రజా గొంతుక డెస్క్ తెదేపా అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే రాయలసీమ అభివృద్ధి చెందిందని మంత్రి నారాలోకేశ్ తెలిపారు.తెదేపా అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే రాయలసీమ అభివృద్ధి చెందిందని మంత్రి నారాలోకేశ్ అన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందే హామీ ఇచ్చామన్నారు. తీర్మానంతోపాటు వచ్చే ఏడాదిలోగా బెంచ్ ఏర్పాటు చేసేలా పనిచేస్తామని పేర్కొన్నారు. సాగునీటితోపాటు ఇతర ప్రాజెక్టులన్నీ తెదేపా ప్రభుత్వ హయాంలో వచ్చాయని మంత్రి చెప్పారు. అనంతపురానికి కియా వచ్చిందంటే ఎన్డీఏ ప్రభుత్వం వల్లేనని గుర్తుచేశారు. చిత్తూరు, కడప కేంద్రంగా ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు వచ్చాయన్నారు. టీసీఎల్, ఫాక్స్ కాన్ సంస్థలన్నీ రాయలసీమ ప్రాంతానికే వచ్చాయని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఐఐటీ సహా వివిధ సంస్థలు ఏర్పాటైన విషయాన్ని గుర్తుచేశారు

## కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తాం



ప్రజా గొంతుక డెస్క్ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గాంధీ భవన్ లో నేడు ప్రజా వాణి కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు గాంధీ భవన్ లో దరఖాస్తులు పరిష్కరించనున్నారు. అనంతరం కాంగ్రెస్ కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొంటారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గత ప్రభుత్వం.. లోపల బంధించుకుని పాలించే వాళ్ళు అన్నారు. ప్రజా పాలనలో మంత్రులు, ముఖ్యమంత్రులే ప్రజల దగ్గరకు వెళ్తున్నామన్నారు. విద్య, వైద్యం పైనా మేము ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. 59 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. గ్రూప్ 1 కోసం ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న వాళ్ల కోసం పరీక్షలు పెట్టామని క్లారిటీ ఇచ్చారు. తిరకాసు పెట్టీ పరీక్షలు పెట్టకుండా కుటిల ప్రయత్నాలు చేశారు బీఆర్ఎస్ నేతలు చేశారని మండిపడ్డారు. వాటిని ఎదుర్కొని పరీక్షలు పెట్టామని భట్టి విక్రమార్క తెలిపారు. ఆర్టీసీ బస్సుల కొనుగోలు కూడా మహిళా సంఘాలతో కొనిస్తామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తామన్నారు. కుల గణన దేశానికి తెలంగాణ మోడల్ అన్నారు. కొద్ది మంది దోపిడీ దారులు అడ్డుకోవాలని తప్పుడు ప్రచారం చేశారు, చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పదేళ్లలో చేయలేని పనులు ఏడాది కాలంలో పూర్తి



ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలంలో అద్భుతమైన పాలన అందించిందని, దేశంలో ఏ రాష్ట్రం చేయలేనంత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మనం చేసి చూపించామన్నారు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేయలేని అనేక పనులు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేబినెట్ మంత్రులు చేసి చూపించారని ఆయన వ్యాఖ్యానించారు. 18 వేల కోట్ల వ్యవసాయ రుణాలు, ఆర్టీసీ ఉచిత ప్రయాణాలు, ఇందిరమ్మ ఇళ్ల పథకం, 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, 500 రూపాయలకు గ్యాస్, 50 వేల ఉద్యోగాలు లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఆయన అన్నారు. ఈ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా ప్రజల్లోకి తీస్కెళ్లాలన్నారు మహేష్ గౌడ్. కాంగ్రెస్ కార్యకర్తలు మన ప్రభుత్వం చేసిన పనులను ఇంటింటికి తీసుకెళ్లాలన్నారు.ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు ప్రభుత్వంపైన విపరీతంగా దుష్ప్రచారం చేస్తున్నాయని, వాటిని తిప్పికొట్టాలి. అందుకు తగ్గట్టు మన ప్రచారం ఉండాలని ఆయన అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే అనేక మందికి కార్పొరేషన్ల పదవులు వచ్చాయని, డీసీసీ అధ్యక్షులకు అందరికి పదవులు వచ్చాయన్నారు. అనుబంధ సంఘాల చైర్మన్ లకు పదవులు వచ్చాయని, ఇంకా చాలా పదవులు ఇవ్వాల్సి ఉందన్నారు మహేష్ కుమార్ గౌడ్. పార్టీ కోసం పని చేసిన అందరికి పదవులు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నామని, రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో పార్టీ అన్ని విధాలుగా గట్టిగా కృషి చేయాలన్నారు. మంచి ఫలితాలు రావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు.



## గంజాయి కట్టడికి చర్యలు

ప్రజా గొంతుక డెస్క్ వైకాపా ప్రభుత్వం గంజాయి, బ్లేడ్ బ్యాచ్ ఆగడాలపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదని హోంమంత్రి అనిత విమర్శించారు. ఐదేళ్లలో జగన్ ఒక్కసారి కూడా సమీక్ష చేయలేదని.. దీంతో దుండగులు రెచ్చిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గంజాయితో పాటు బ్లేడ్ బ్యాచ్ ఆగడాలు, వాటి కట్టడికి తీసుకుంటున్న చర్యలపై శాసనసభలో పలువురు సభ్యులు ప్రశ్నలు వేశారు. వీటికి హోంమంత్రి సమాధానమిచ్చారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గంజాయి కట్టడికి చర్యలు చేపట్టామని అనిత తెలిపారు. ప్రత్యేక టాస్క్ ఫోర్స్, సబ్ కమిటీ ఏర్పాటు చేశామని.. దీంతో నేరస్థులను అణచివేస్తామని చెప్పారు. సీఎం చంద్రబాబు ఇప్పటికే ఏడు సార్లు సమీక్ష నిర్వహించారని వివరించారు. గత ఐదు నెలల్లో 25 వేల కిలోల గంజాయి పట్టుకున్నట్లు తెలిపారు. దీన్ని సాగు చేసినా.. తరలించినా పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తున్నట్లు చెప్పారు. ఆస్తులు సైతం జప్తు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.కూటమి ప్రభుత్వంలో గంజాయి నియంత్రణకు మంత్రివర్గ ఉపసంఘం నియమించినట్లు చెప్పారు. దీనిపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి పెట్టారని వివరించారు.

## రాష్ట్రంలో శాంతి భద్రతలే కీలకం




ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో శాంతి భద్రతలే కీలకమని.. టూరిజం డెవలప్ కావాలంటే శాంతి భద్రతలు పటిష్టంగా ఉండాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అసెంబ్లీలో అన్నారు. నాలెడ్జ్ ఎకానమీకి ఏపీ చిరునామా కావాలంటే శాంతిభద్రతలు చాలా ముఖ్యమన్నారు. పోలీసు వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని.. చట్టాన్ని చేతికి తీసుకుని ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే ఎవరైనా సరే శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. పోలీసు వ్యవస్థను గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. 5 ఎకరాల భూమి అమరావతిలో పోలీసు మార్టియర్స్ డే కోసం ఇస్తామన్నారు. సైబర్ పోలీసు స్టేషనులు పెడుతున్నామని తెలిపిన సీఎం చంద్రబాబు.. ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ తుళ్ళూరులో పెడతామని చెప్పారు. నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ ఇక్కడకి తీసుకొస్తామన్నారు.ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ (ఈగల్) అని పెట్టామని చంద్రబాబు వెల్లడించారు. రాజకీయ ముసుగులో నేరాలు చేస్తే ముసుగు తీయిస్తామన్నారు. ఇష్టానుసారంగా చేయాలనుకుంటే ఆటలు సాగనివ్వమన్నారు. అమ్మాయిలపై దాడి చేస్తే అదే చివరి రోజు అనే భయం ఉండాలన్నారు సీఎం చంద్రబాబు.నీచమైన ఆలోచనలు పెరిగిపోయాయన్నారు. డ్రగ్స్ పైన పెద్ద ర్యాలీ చేసి ప్రజలలో చైతన్యం తీసుకురావాలన్నారు. సమాజం చైతన్యం అయ్యేలా లా అండ్ ఆర్డర్ నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు.ల్యాండ్ గ్రాబింగ్ పైన ఎవరైనా కేసు పెడితే ఆరోపణ ఎదుర్కొంటున్న వ్యక్తి నిరూపించుకోవాలని సీఎం చెప్పారు. ఒకసారి ల్యాండ్ గ్రాబింగ్ చేస్తే బయటకి రారని ఆయన వెల్లడించారు. ల్యాండ్ గ్రాబింగ్ చట్టానికి ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లుంటారని పేర్కొన్నారు. ప్రత్యేక కోర్టులు పెట్టి ల్యాండ్ గ్రాబింగ్ చేసిన వారిని శిక్షించడంతో పాటు పరిష్కారం కూడా వెంటనే ఇస్తామన్నారు. చాలా పకడ్బందీగా జిల్లా కలెక్టర్ పర్మిషన్తో విచారణ జరుగుతుందన్నారు. డీఎస్పీ కంటే పై స్థాయి అధికారి విచారణ చేస్తారని తెలిపారు. పీడీ యాక్టుకు కూడా పదును పెట్టామన్నారు. తెలంగాణ, గుజరాత్, మహారాష్ట్ర పీడీ యాక్టులు స్టడీ చేశామన్నారు. సైబర్ క్రైమ్ నేరస్థులను కూడా పీడీ యాక్టులో చేర్చామన సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## గిరిజన రైతు ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్




ప్రజా గొంతుక డెస్క్ బీఆర్ఎస్ గిరిజన రైతు ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నెల 25వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ధర్నా చేసుకునేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది.బీఆర్ఎస్ గిరిజన రైతు ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నెల 25వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ధర్నా చేసుకునేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. వెయ్యి మంది రైతులతో ధర్నాకు అనుమతి లభించింది. అయితే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గిరిజన రైతు ధర్నా వాస్తవానికి ఇవాళ చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. కానీ పోలీసులు అనుమతించలేదు. దీంతో గిరిజన రైతు ధర్నాకు అనుమతి ఇవ్వాలని బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది.ధర్నాకు అనుమతి ఇవ్వకపోగా.. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో అన్ని వీధుల్లో జిల్లా ఎస్పీ సుదీర్ రామనాథ్ కేకన్ ఆధ్వర్యంలో పోలీసుల బలగాలు కవాతు నిర్వహించాయి. ప్రజా పాలనలో కనీసం ధర్నా చేయడానికి కూడా అనుమతించని ప్రభుత్వ తీరుపై పౌర సమాజం భగ్గుమంటున్నది. ఇలాంటి ధోరణులు ప్రజాస్వామ్యానికి మంచివి కాదని ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తీరును తప్పుబడుతున్నారు.

# మహిళల భద్రత, రక్షణకూ రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

దేశ ప్రగతి మహిళా సాధికారత మీద ఆధారం
మహిళా సివిల్, ఏఆర్ కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్ కు ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ డా. కడియం కావ్య



ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:అభివృద్ధి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ రాష్ట్ర సర్కారు, భద్రత, రక్షణకూ అధిక ప్రాధాన్యమిస్తున్నదని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం ఖిలా వరంగల్, మామునూరు పోలీసు శిక్షణ కళాశాలలో ట్రెయినీ మహిళా సివిల్, ఏఆర్ కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమానికి మంత్రి సీతక్క గారితో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు మాట్లాడుతూ … తెలంగాణ ఉమ్మడి 10 జిల్లాల నుంచి మొత్తం 1,148 మంది మహిళా కానిస్టేబుళు శిక్షణ పూర్తి చేసుకుని విధులకు హాజరవుతున్న సందర్భంగా వారికి ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతలు ఎక్కడైతే పటిష్టంగా ఉంటాయో.. ఆ ప్రాంతం బాగుపడుతుంది అని భావించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీస్ శాఖలో ఎన్నో సంస్కరణలు చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళల భద్రతకు షీటీంలు ఉన్నాయని, అన్ని జిల్లాల్లోను ప్రత్యేకంగా మహిళా పోలీస్ స్టేషన్లు అందుబాటులో ఉన్నాయని వాటి ద్వార మహిళలకు భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపారు. దేశ ప్రగతి మహిళా సాధికారత మీద ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ రోజు కానిస్టేబుళ్ల పరేడ్ ఎంతో కనుకల విందుగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ గానే కాదు ఒక డాక్టర్ గా మహిళా కానిస్టేబుళ్ల ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఫిజికల్ గా మెంటల్ గా ఫిట్ గా ఉండాలని సూచించారు. ఒక మగాడు చదువుకుంటే అతడు మాత్రమే బాగుపడతాడు ఒక మహిళ చదువుకుంటే కుటుంబం బాగుపడుతుంది అనేది అక్షరాల నిజమన్నారు. విధి నిర్వహణలో చిన్నారులు, వృద్ధులు ముఖ్యంగా మహిళల పట్ల ప్రత్యేక శ్రద్ధ, ప్రేమను కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీపీ ఈస్ట్ జోన్ రవీందర్, పీటీసీ ప్రిన్సిపల్ పూజ ఇతర పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు

లింగాలఘణపురం/ప్రజాగొంతుకన్యూస్



మండలం లోని కళ్లెం గ్రామంలో గురువారం సిపిఐ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రావుల సదానంద హాజరై మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు కావస్తుందని 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.భారత దేశంలో గత 100 సంవత్సరాలుగా కార్మికులకర్షకులయువకుల,మహిళల పేద ప్రజలకు అండగా సిపిఐ పార్టీ నిలబడి పోరాటం చేసిందన్నారు. వందేళ్ళలో ఎన్నో చారిత్రాత్మక పోరాటాలు ప్రజల పక్షాన చేసి బూర్జువా పెత్తందార్ల జాగిర్దారుల కేంద్ర రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించినప్పుడల్లా సిపిఐ జెండా నిలబడి పాలకుల మెడలు వంచిందన్నారు.ఈరోజు పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయి అంటే అది సిపిఐ పోరాటమేనని అన్నారు.దేశంలో కోట్లాది మందికి భూ పోరాటం నిర్వహించి భూములు పంచిన చరిత్ర సిపిఐ ది అన్నారు ఈ రోజు కార్మిక చట్టాలు కొనసాగుతున్నాయి అంటే అది ఎర్ర జండా సిపిఐ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మబ్బు రవి,సింగరబోయిన రాజు కొత్తపేట కనకరాజు,ఎన్ నరేష్,ఎం అబ్బయ్య,ఎ సత్తయ్య, డి యాదగిరి,ఎ హరీష్ ,టి శ్రీను,ఎం శ్రీశైలం,టి వెంకటేష్ ,టి పరుశురాం,కె మహేష్,ఎం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ పారిశుద్ధ కార్మిక సిబ్బంది ప్రభుత్వంపై తిరగబడడం ఖాయం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

తక్షణమే పారిశుద్ధ కార్మికులకు జీతాలు చెల్లించండి మాజీ మంత్రి సబిత రెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 21 చిక్కిరి శ్రీకాంత్



మహేశ్వరం మండలం గొల్లూర్ గ్రామ పంచాయితీ సిబ్బంది సబితమ్మ కి వారి బాధను చెప్తూ మాకు జీతాలు రాక దుర్భరమైన పరిస్థితులలో ఉన్నామని ఇల్లు గడవడం కష్టంగా ఉంది మాకు సకాలంలో జీతాలు వచ్చేలా చెయ్యమని వాపోతూ కన్నీరుమున్నీరుగా విలపించారు ఓదార్చి దర్యం చెప్పిన సబితా ఇంద్రారెడ్డి పంచాయతీ కార్యదర్శితో మాట్లాడే ప్రయత్నం చేసినా కార్యదర్శి లైన్లోకి రాలేదు త్వరలో మీ సమస్యల గురించి సంబంధిత అధికారులతో మాట్లాడతా అని చెప్పారు.ఈ రేవంత్ ప్రభుత్వం "కాంగ్రెస్" ఏర్పడిన నాటినుండి పంచాయతీలను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తోందని ఇది ఇలాగే కొనసాగితే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పంచాయతీ సిబ్బంది ప్రభుత్వం పై తిరగబడడం ఖాయమని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి తో పాటు గొల్లూర్ బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ గౌడ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

# చెరువులో చేప పిల్లలు వదిలిన ఎమ్మెల్యే సునీత రెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుకు న్యూస్, నవంబర్ 21:



మెదక్ జిల్లా.శివంపేట మండలం, గోమారంలో మత్స్యశాఖ ద్వారా వచ్చిన చేప పిల్లల్ని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత రెడ్డి గురువారం పెద్ద చెరువు నీటిలో విడుదల చేశారు. గోమారం పెద్ద చెరువులో 54,910 బొచ్చ, రవు, మ్రిగాల, చేప విత్తనం, బిజిలీపూర్ వీరప్ప చెరువులో 54,682 చేప విత్తనం వదిలినట్లు మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కుంట లక్ష్మణ్, మత్స్యశాఖ క్షేత్రాధికారి సంతోష్ కుమార్ తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, మాజీ జడ్పీ కోప్షన్ మెంబర్ మన్సూర్, నర్సాపూర్ ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పెద్ద పట్లూరి మాధవరెడ్డి,రమణ గౌడ్, కాముని శ్రీనివాస్ గంగపుత్ర సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలి మూఢనమ్మకాలను పారద్రోలాలి సీఐ జనార్ధన్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్: హాలియా: నవంబర్: 21



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండల స్థాయి "చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్' జన విజ్ఞాన వేదిక నల్లగొండ జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించుచెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ అనుముల మండల స్థాయిలో భాగంగాఈ రోజు స్థానిక హాలియా మున్సిపాలిటిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాలియ సర్కిల్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జనార్ధన్ గౌడ్,మరియు అనుముల మండలవిద్యాధికారి గుండా కృష్ణమూర్తి,హాజరై టాలెంట్ టెస్ట్ పేపర్లనురిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి సి ఐ మాట్లాడుతూ సైన్స్ వలన శాస్త్రీయ దృక్పదం, సృజనాత్మకత వంటి శాస్త్రీయ ఆలోచనావిధానం అభివృద్ధి చెందుతుందని మాట్లాడినారు. ఎం ఈ ఓ మాట్లాడుతూవిద్యార్థులందరు సైన్స్ పట్ల అవగాహన పెంచుకొని మూఢ నమ్మకాలను పోగొట్టాలని మాట్లాడినారు.ఈ కార్య క్రమంలో అనుముల మండలంలోని అన్ని ప్రభుత్వంప్రైవేటు పాఠశాలలు మరియు రెసిడెన్షియల్ పాఠశాలలు పాల్గొన్నాయి.ప్రభుత్వ పాఠశాల ఇంగ్లీష్ మీడియం నుండి జిల్లా పరిషత్ హై స్కూల్ హాలియాప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల ఇంగ్లీష్ మీడియం నుండి .టి జి యస్ డబ్ల్యూ ఆర్ యస్ జె సిఅనుములప్రభుత్వ పాఠశాల తెలుగు మీడియం నుండి జిల్లా పరిషత్ హై స్కూల్ హాలియా,ప్రైవేట్ పాఠశాల ఇంగ్లీష్ మీడియం నుండి టైం స్కూల్ హాలియాపైన తెలుపబడిన పాఠశాలలు జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది.ఇట్టి కార్యక్రమం అంతా జనవిజ్ఞాన వేదిక నల్లగొండ జిల్లాశాఖ బాధ్యులు అయినటువంటి కత్తికోటిరెడ్డి మరియు అంగాల సైదులు ఆధ్వర్యంలో నిర్వహించారు ఇంకా ఈ కార్యక్రమంలో వివిద -పాఠశాల ఉపాధ్యాయులు పాలుని విజయవంతం చేసారు.

# జర్నలిస్టు పై దాడి చెసిన భూ ఆక్రమణదారులను అరెస్టు చేయాలి

డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్
కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక




సైబారబాద్ కమిషనరేట్ పరిధిలోని దుండిగల్ పోలీస్ స్టేషను పరిధిలో ప్రభుత్వ భూములను, చెరువులను ఆక్రమించి వెంచర్ చెస్తున్న త్రిపుర ల్యాండ్ మార్క్ నిర్మాణ సంస్థ అక్రమాలు భూ కబ్జాలపై వార్తలు రాసిన జర్నలిస్టు మద్దయ్యపై పధకం ప్రకారం సామూహిక దాడి చేసిన దుండగులైన సుధాకర్ తదితరులను తక్షణమె అరెస్టు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు.గురువారం దుండిగల్ లో జర్నలిస్టు మద్దయ్య, ఇతర జర్నలిస్టులపై జరిగిన దాడి వివరాలను సిఐ, ఏసీపీలను కలిసి తెలుసుకున్నారు. నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని కోరారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ బాచుపల్లి మండలం బౌరంపేటలోని డిపిపల్లి లోని సర్వే నెంబర్ 181, 282, 184, 187, 188, 199లో ఎఫ్.టి.ఎల్ భూమిని అక్రమించి వెంచర్ నిర్మాణం చేపడుతున్నారన్నారు. ఈ భూ అక్రమాలపై వరుస కథనాల రాయడంతో స్పందించిన తహసీల్దారు, నీటి పారుదల శాఖ అధికారుల విచారణకు వెళ్ళిన సమయంలో వార్త సేకరణకు ఇతర జర్నలిస్టులతో కలిసి వెళ్ళిన జర్నలిస్టు మద్దయ్యపై ఒక్కసారిగా త్రిపుర ల్యాండ్ మార్క్ నిర్మాణ సంస్థ యండి సుధాకర్ అదేశాలతో పది మంది దుండగులు బాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, చిన్నారెడ్డి, వెంకట్ తదితర దుండగుల ముఠా సాముహిక దాడి చెసి గాయపర్చారన్నారు. నిందితులపై దుండిగల్ పోలీసులు బిఎన్ఎస్, ఎస్సీ, ఎస్టి అత్యచారాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చెసినందున పోలీసులు విచారణ పూర్తి చెసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ భూములు చెరువులను అక్రమణలపై రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా కొరడ జులిపిస్తున్న నేపథ్యంలో ప్రజా శ్రేయస్సు ప్రభుత్వ భూములను కాపాడెందుకు వార్తలు రాసిన జర్నలిస్టు మద్దయ్యకు రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు సెక్రటరీ జనరల్ బొల్ల మల్ల నర్సింగ్ రావు, దాడికి గురైన జర్నలిస్టు మద్దయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగంలోనీ సమస్యలను పరిష్కరించుమంటే అక్రమ అరెస్టుల


ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి ఈదునూరి అభినవ్
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల పట్టణం గురువారం




జిల్లాకు విచ్చేస్తున్ మంత్రుల పర్యటనలో ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించినారు ఐబీ చౌరస్తాలో సూపర్ స్పెషాలిటీ, మాతా శిశు ఆసుపత్రికి శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చేస్తున్న మంత్రులు దామోదర్ రాజ నరసయ్య సీతక్క శ్రీధర్ బాబు మంచిర్యాల జిల్లా కార్యదర్శి ఈదునూరి అభినవ్ మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు అనేకమైన సమస్యలతో ఇబ్బందులు పడుతున్న...ఎందుకు ఈ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులు ఎందుకు విద్యరంగ సమస్యలపై మాట్లాడడం లేదు అనేదానికి సమాధానం చెప్పాలి.రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని ఉద్యమాలు చేస్తుంటే అక్రమ అరెస్టులు చేపిస్తూ కేసులు బనయిస్తున్నారు. గడిచిన 7సంవత్సరాలనుండి రాష్ట్ర వ్యాప్తంగా 8500 కోట్ల బకాయిల స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్స్ పెండింగ్ లో ఉన్నాయివాటిని తక్షణమే విడుదల చేయాలి. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేవు వాటికీ సొంత భవనాలను నిర్మించాలని,విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారని,రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యసంస్థలలో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేవు.విద్యార్థులకు కానీ విద్యారంగంలో ఉన్న సమస్యలపై మాట్లాడాలి అంటే కనీసం తెలంగాణ రాష్ట్రానికి మాత్రం విద్యాశాఖమంత్రి లేకపోవడం సిగ్గుచేటు. ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలపై దృష్టి పెట్టి తెలంగాణ రాష్ట్రానికి తక్షణమే విద్యశాఖ మంత్రిని నియమించి, రాష్ట్రంలో ఉన్నటువంటివిద్యారంగా సమస్యలను పరిష్కరించాలని,లేనియాడాలా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలకు పిలుపునిస్తాము అని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా కమిటీగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము అని. ఈ సందర్భంగా పేర్కొన్నారు

# గిరిజన బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన అధికారి నీలిమ.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 21:



మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని గిరిజన వసతి గృహాన్ని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నీలిమ ఆకస్మికంగా తనిఖీ చేసి, వసతి గృహ వార్డెన్ యాదయ్యకు పదో తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించేలా తగు సూచనలు జారీ చేయడం జరిగింది. వసతి గృహ విద్యార్థులకు చలికాలం కావున వేడి నీటిని అందించాలని వార్డెన్ యాదయ్యను ఆదేశించడం జరిగింది.

# ముదిరాజ్‌మహాసభజెండా ఆవిష్కరణ

వలిగొండ నవంబర్ 21 ప్రజా గొంతుక ప్రతినిధి



ప్రపంచ మత్స్య సంపద దినోత్సవం మరియు తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రాల రాములు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ లు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాటం చేయాలని ఆయన తెలిపారు. అంతకుముందు గ్రామంలో ముదిరాజ్ లు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు నిమ్మల సురేష్, గణ బోయిన మల్లేశం, మంత్రి కాశయ్య, బత్తెపు శ్రీను, నిమ్మల అశోక్, మారబోయిన శంకరయ్య, దుడ్డ చంద్రం, పిట్టల లక్ష్మయ్య, బుంగమట్ల రాములు, మారబోయిన అంజయ్య, చెవ్వ చెన్నయ్య, దాసబోయిన పెద్దలు, బొల్లెబోయిన మధు, దుడ్డ గణేష్, దుడ్డ నవీన్, బుంగపట్ల వెంకట్, సూరబోయిన దయాకర్, బత్తెపు శేఖర్, మారబోయిన పరశు రాములు, నిమ్మల శేఖర్, దుడ్డ ఆంజనేయులు, చెవ్వ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రబీ కాలంలో ఉన్నత దిగుబడి విత్తనాలను వాడాలని రైతులకు అవగాహన కార్యక్రమం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 21 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం,చెన్నపూర్ గ్రామంలోని రైతులకు రబీ కాలంలో ఉన్నత దిగుబడులకు అనుకూలమైన కొన్ని సన్న మరియు దొడ్డు రకం (%ఎఅఎ 1638 ,ఝిస్త్రశ్రీ%24423) లాంటి వరి విత్తనాలను ఎంపిక చేసుకునే విధానం పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం తునికి సైంటిస్ట్ శ్రీనివాస్ ఇచ్చిన సహాయ సహకారం తో, రైతులకు సాంకేతిక సలహాలు అందించారు. మల్లారెడ్డి యూనివర్సిటీ బీఎస్సీ అగ్రికల్చర్ హానర్స్ చదువుకుంటున్న విద్యార్థులు వరి విత్తనాలు ఎంపిక చేసుకునే కీలకమైన అంశాల గురించి వివరించారు. వరి విత్తనాలు ఎంపిక చేసేటప్పుడు పర్యావరణ పరిస్థితులు, నేల స్వభావం, దిగుబడి సామర్థ్యం మరియు వ్యవసాయ విధానాలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోల్ల భిక్షపతి, బోల్ల ఆంజనేయులు,చంద్రారెడ్డి మరియు ఇలా కొందరు రైతులు ప్రధానంగా పాల్గొని, విద్యార్థులు చెప్పిన వరి విత్తనాల ఎంపిక గురించి అవగాహన పొందారు. విద్యార్థులు చేసిన సూచనలు, సలహాలు రైతుల అభిప్రాయాలను మార్చి, మంచి దిగుబడికి దారి తీస్తాయని ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా, రైతులు వరి విత్తనాల ఎంపిక విషయంలో అవగాహన కలిగి, దానిని తమ భవిష్యత్ పంటలలో ప్రయోజనకరంగా ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నామని విద్యార్థులు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత రెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 21 :



మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. వివిధ అనారోగ్య కారణాలతో ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్న నవబుపేట గ్రామానికి చెందిన దివ్య భారతి, సిహెచ్ సురేష్ లకు సీఎం సహాయనిధి ద్వారా చెక్కుల మంజూరు కాగా గురువారం వారి కుటుంబాలకు చెక్కులను గ్రామ మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి కి అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలైన కుటుంబాలకు వరం లాంటిదని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సైన్స్ విద్యార్థులకు బహుమతుల అందజేత

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి చిన్నంబావి ప్రతినిధి/నవంబర్ 21:-



చిన్నంబావి మండలం లోని పాఠశాలల్లో నిర్వహించిన జనవిజ్ఞాన వేదిక 2024-25 సంవత్సరం సైన్స్ సంబరాలలో భాగంగా చిన్నంబావి మండల కేంద్రంలో పాఠశాల స్థాయిలో ఎంపిక అయిన విద్యార్థులను ఈ రోజు ఉదయం పది గంటలకి వివేకానంద పాఠశాలలో మండల స్థాయి చెకుముకి పరీక్ష నీ, జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు సీ ఎచ్ వెంకటేష్, సమక్షంలో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిన్నంబావి మండల పోలీస్ అధికారి హెడ్ కానిస్టేబుల్ శాంతయ్య, హాజరు కావడం జరిగింది. మండల స్థాయి చెకుముకి పరీక్షల్లో ప్రథమ స్థానంలో విజయం సాధించిన వివేకానంద పాఠశాల,ద్వితీయ స్థానంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల పెద్ద దగడ, తృతీయ స్థానంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం చిన్నంబావి, నిలిచి జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు హెడ్ కానిస్టేబుల్ శాంతయ్య చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేసి సర్టిఫికెట్ల ను అందజేయడం జరిగింది. ఈ చెకుముకి పరీక్ష కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షుడు రాజు కుమార్, సభ్యులు, సెక్రెటరీ, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.




# టీఎస్ యుటిఎఫ్ జిల్లా మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

నల్లగొండ జిల్లా తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 6వ జిల్లా మహాసభల గోడపత్రికను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుర్రంపోడు నందు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేపూరు ప్రధానోపాధ్యాయులు మంగ్లా నాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కోదాటి మధుసూదన్ మాట్లాడుతూ ఈనెల 24వ తారీఖున నార్కెట్ పల్లిలో జరుగుతున్న జిల్లా మహాసభలకు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బి సైదులు కోశాధికారి సురేష్, ఉపాధ్యక్షురాలు విజయనిర్మల, విజయేందర్, శంకర్, శ్రీనివాసు,మరియు ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే క్వాలిటీ డేటా ఎంట్రీ ప్రధాన లక్ష్యంగా 516 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ

కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందీ.మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్.ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిది):




గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సామాజిక ఆర్థిక, విద్య, రాజకీయ కుల సర్వే డేటా ఎంట్రీ పై సంబంధిత మండల అభివృద్ధి అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు,ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.సామాజిక ఆర్థిక, విద్య, రాజకీయ కుల సర్వే కంప్యూటర్ ఆపరేటర్లు చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు. చిన్న పొరపాట్లకు కూడా తావివ్వకుండా క్వాలిటీ డేటా ఎంట్రీ ప్రధాన లక్ష్యంగా ప్రణాళిక ప్రకారం డేటా ఎంట్రీ చేయాలని ఆపరేటర్లు చేసిన డేటా ఎంట్రీని ఎన్యుమరేటర్ తప్పనిసరిగా పరిశీలించి ఓకే చేయాలన్నారు. జిల్లాలో సమగ్ర సర్వే నిన్నటి వరకు 86% శాతం పూర్తయిందని తెలిపారు. 516 డేటా ఎంట్రీ ఆపరేటర్లను ఇందుకోసం నియమించినట్లు తెలిపారు, 20 మంది ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు 04 ఎంపీ ఎస్వోలు-19 ఈ డేటా ఎంట్రీ లో పాల్గొంటారని తెలిపారు,అంతకుముందు సామాజిక ఆర్థిక విద్యా రాజకీయ కుల సర్వే డేటా ఎంట్రీ పై రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన ఈడియం సందీప్ ఆపరేటర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సుదీర్ఘంగా శిక్షణ ఇచ్చారు,డేటా ఎంట్రీ ఆపరేటర్లకు యూజర్ ఐడి పాస్వర్డ్ ఇవ్వడం జరుగుతుందని లాగిన్ అయిన తర్వాత పాస్వర్డ్ చేంజ్ చేసుకోవాలని లైవ్ సర్వర్ ప్రొటెక్షన్ అనే వెబ్సైట్ను, ఉపయోగించాలన్నారు సందీప్ వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ముఖ్య ప్రణాళికాధికారి బద్రీనాథ్, సంబంధిత ఎంపీడీవోలు, కంప్యూటర్ ఆపరేటర్లు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త కృషి చేయాలని పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచులు ఎంపీటీసీలను గెలిపించుకోవాలని వారు దిశా నిర్దేశం చేయడం జరిగింది కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్ మండల పార్టీ కార్యనిర్వాక కార్యదర్శి తడక కోటీశ్వర్ నేలపట్ల గౌరవ అధ్యక్షులు పాలమాకుల పెంటయ్య ఉపాధ్యక్షులు పబ్బతి భూపాల్ గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రం నరసింహ పబ్బతి లలిత తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో ఇంజనీరింగ్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గాజులరామారం సర్కిల్ పరిధిలోని వివిధ కాలనీలలో నిర్మాణ దశలో, పెండింగ్ లో ఉన్న పనులపై ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ గాజులరామారం సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్ల లో పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, డిఈ శిరీష, ఏఈలు కళ్యాణ్, తిరుపతి ఇంజనీరింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 5 లోపు జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీలో ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం...

జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ హేమంత్ కుమార్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపెల్లి జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీలో ఖాళీగా ఉన్న 3 పోస్టుల భర్తీ కొరకు డిసెంబర్ 5 లోపు ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ హేమంత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపెల్లి జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీలో 1 స్టెనో/టైపిస్టు, 1 టైపిస్ట్ కం అసిస్టెంట్, 1 రికార్డు అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటి భర్తీకి సంబంధించి నవంబర్ 19న నోటిఫికేషన్ విడుదల చేశామని, నవంబర్ 20 నుంచి డిసెంబర్ 5 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని, డిసెంబర్ 7 లోపు దరఖాస్తులను స్క్రుటినీ చేసి, డిసెంబర్ 10 నాడు హాల్ టికెట్లు జారీ చేస్తామని, డిసెంబర్ 14న ఓఎంఆర్ పరీక్ష ఉంటుందని, డిసెంబర్ 16న స్కిల్ టెస్ట్, డిసెంబర్ 20న ఇంటర్వ్యూ ఉంటాయని తెలిపారు. స్టెనో/టైపిస్ట్, టైపిస్ట్ కం అసిస్టెంట్ పోస్టుకు డిగ్రీ, టైప్ రైటింగ్, షార్ట్ హ్యాండ్ హయ్యర్ గ్రేడ్ ఉత్తీర్ణత సాధించాలని, రికార్డ్ అసిస్టెంట్ పోస్టుకు పదవ తరగతి పాసైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, అభ్యర్థులకు తెలుగు భాష పై పట్టు ఉండాలని, సెప్టెంబర్ 1, 2024 నాటికి నాలుగు సంవత్సరాలు పూర్తికాని అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని, ఎస్సీ ఎస్టీ బీసీ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐదు సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాల సడలింపు ఉందని అన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు డిసెంబర్ 5 ,2024 సాయంత్రం ఐదు గంటల లోపు చేరేలా తమ దరఖాస్తులను రిజిస్టర్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా మాత్రమే పంపాలని, నేరుగా దరఖాస్తులు తీసుకోవడం జరగదని లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# టీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా భూపతి సంతోష్ ఎన్నిక..

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా భూపతి సంతోష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి, కార్యదర్శి కుడుతాడి బాబురావు ల ఆధ్వర్యంలో ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రానున్న రోజులలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, యూనియన్ అభివృద్ధికి సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తిరుపతి,కార్యదర్శి బాపురావు, ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య, వెంకట్రాజ్యం సహాయ కార్యదర్శి దొడ్డ రాజేంద్రప్రసాద్, సౌడమల్ల యోహాన్, ఏబుషి సంపత్ ఖాజా ఖాన్ మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ హబ్బుగా మంచిర్యాల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

ప్రజా ఆరోగ్యం-ప్రమాణాలతో కూడిన విద్య ప్రభుత్వ బాధ్యత
రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ










ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా గురువారం ఉత్తర తెలంగాణలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఘట్టమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తాలో 300 కోట్ల రూపాయల నిధులతో మంజూరైన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణానికి రాష్ట్ర ఐ.టి., పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలు, ఎలక్ట్రానిక్స్ %c% కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి. ఎం.డి. హేమంత్ బొర్కడే, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ సాగర్ రావు, తెలంగాణ మినిమమ్ వేజెస్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎం.డి. సులేమాన్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ ప్రాంతంలో మంచిర్యాల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తామని, ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు మంచి ఆలోచన అని, పేద కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు, ప్రమాణాలతో కూడిన విద్య అందించడం ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంటుందని తెలిపారు. వైద్య సేవల కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లకుండా 90 శాతం వైద్యం ఇదే ప్రాంతంలో ఉచితంగా అందించి ప్రజలలో భద్రత, నమ్మకం కలిగిస్తామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 6 పడకలను 30 పడకలకు అప్ గ్రేడ్ చేయడంతో పాటు మరిన్ని ఉప కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో 7 వేలకు పైగా వైద్య సిబ్బందిని నియమించడం జరిగిందని, సుమారు 54 వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అత్యవసర సేవల సమయంలో వేగవంతమైన వైద్యం అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అంబులెన్స్ సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటామని, గిరిజన ప్రాంతాలలో 2, మండలానికి 1 చొప్పున అందించేందుకు కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. ప్రతి 30-35 కిలోమీటర్లకు ఒక ట్రామా కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర వ్యాప్తంగా 74 ట్రామా కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రజలు ప్రాణాపాయానికి గురి కాకుండా బ్లాక్ స్పాట్ ప్రాంతాలలో అంబులెన్సు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని కిడ్నీ దయాలసిస్ కేంద్రంలో 10 పడకలను 30 పడకలకు పెంచడంతో పాటు దయాబెటిక్ వ్యాధిగ్రస్తుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో అదనంగా 29 ఉప కేంద్రాల ఏర్పాటుతో పాటు మంచిర్యాల నియోజకవర్గంలోని వెంకట్రావుపేట, చెన్నూర్ నియోజకవర్గంలోని అంగ్రాస్ పల్లి లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉత్తర తెలంగాణలో 4 క్యాన్సర్ కేంద్రాలు, వస్కులర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వైద్య సిబ్బంది సంఖ్యను పెంచి ప్రజలకు వైద్య సేవలను సంపూర్ణంగా అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మహిళలను విద్యావంతులను చేసి సమాజంలో అభివృద్ధిలోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలు రాష్ట్ర అభివృద్ధిలో జవాబుదారీగా ఉండాలని, సిద్ధాంత పరంగా సమాజ అభివృద్ధిలో భవిష్యత్తు నిర్ణయాలను జాగ్రత్తగా తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ఐ.టి., పరిశ్రమల శాఖ మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం సంవత్సర కాలంలో అనేక రంగాలలో అభివృద్ధి సాధించిందని, ఈ క్రమంలో ఈ నెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని తెలిపారు. మంచిర్యాలలో ఏర్పాటు చేస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా 7 నియోజకవర్గాలు, మహారాష్ట్ర, చత్తీస్ ఘడ్, ఇతర రాష్ట్రాల నుండివైద్య సేవల నిమిత్తం వచ్చే ప్రజలకు అందుబాటులో అన్ని సేవలను అందించడం జరుగుతుందని, ప్రజలకు భారం కాకుండాఉచితంగా సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధికప్రాధాన్యతని ఇస్తుందని, ప్రజలకు మరింత వేగవంతమైన సేవలు అందించేందుకు వైద్యులు, సిబ్బంది నియామకానికిచర్యలు తీసుకుంటామని తెలిపారు. అకుంఠిత దీక్షతో ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, మంచిర్యాలలో వరదప్రభావిత ప్రాంతాలు ముంపుకు గురికాకుండా 262 కోట్ల రూపాయల వ్యయంతో కరకట్ట నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని,40 కోట్ల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు అభివృద్ధి చేసి నాణ్యతా ప్రమాణాలతో విద్యను అందించేందుకుకృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం క్రింద అంతర్గత రహదారులను నిర్మిస్తూ మండల,జిల్లా కేంద్రాలకు అనుసంధానం చేయడం ద్వారా వేగవంతమైన అభివృద్ధికి బాటలు వేస్తున్నామని తెలిపారు. జిల్లాలోపారిశ్రామిక వాడల అభివృద్ధికి ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో పాటు చిన్న, మధ్యతరహా పరిశ్రమలఅభివృద్ధిని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటులో భాగంగా రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో మొదటిసారిగా మంచిర్యాల నియోజకవర్గంలోని దండేపల్లిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లా ప్రజలకు మందులను అందుబాటులో ఉంచేందుకు డ్రగ్ స్టోర్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 6 గ్యారంటీల అమలుకు ఆర్థిక క్రమశిక్షణతో చర్యలు చేపడుతున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, వసతి గృహ విద్యార్థులకు కాస్మొటిక్, డైట్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు. 2 లక్షల రూపాయల రుణమాఫీలో భాగంగా రైతులకు 3 విడతలలో రాష్ట్ర వ్యాప్తంగా 18 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ క్రింద అందించడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని, సింగరేణి సంస్థలో పని చేస్తున్న కార్మికులతో పాటు కాంట్రాక్టు కార్మికులకు బోనస్ అందించామని, 800 మెగావాట్ల సామర్థ్యంతో 3 పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తున్నామని, ఆర్థిక వ్యవస్థను సరిచేసి ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందిస్తామని తెలిపారు.మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ దాదాపు 15 లక్షల మందికి ఉపయోగపడుతుందని, ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లలేని వారికి ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రి ఏర్పాటు కొరకు ప్రభుత్వం 300 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, 225 పడకలతో మాత శిశు, 425 పడకలతో ప్రభుత్వ ఆసుపత్రి కలిపి నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం కొరకు ఈ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగా ఇక్కడే పూర్తి స్థాయిలో అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా జిల్లాతో పాటు పక్క రాష్ట్రాల నుండి వచ్చే ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, పోలీసు అధికారులు, ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లాని అభివృద్ధి బాటలో నడిపేలా వార్తా కథనాలుండాలి. ఆర్డీఓ శ్రీనివాసులు

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టిజేఏ ముందుంటుంది. టీజేఏ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా
ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్













సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఇందిరా చౌక్ వద్ద తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ వ్యవస్థాపకులు ఎన్.యు.జే(ఐ) మాజీ జాతీయ అధ్యక్షుడు ఉప్పల లక్ష్మణ్, టీజేఏ రాష్ట్రఅధ్యక్షులు రమణారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాథ్, టిజేఏ నల్గొండ జిల్లా అధ్యక్షుడు వాసుదేవరావుల ఆదేశాల మేరకుటీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ అధ్యక్షుడు షేక్ సైదా ఆధ్వర్యంలో గురువారం హుజూర్ నగర్ రాజ్యసభ మండలాధికారి శ్రీనివాసులు ముఖ్య అతిథి గా పాల్గొని టీజేఏ జిల్లా కమిటీ ప్రెస్ క్లబ్కార్యాలయాన్ని ప్రారంభించి కేక్ కట్ చేసి జిల్లా కమిటీ జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి జర్నలిస్టుల కార్యాలయం హుజూర్ నగర్ నియోజకవర్గంలో పెట్టడం శుభ పరిణామమని జిల్లా వ్యాప్తంగా ప్రజల సమస్యలకు పరిష్కరం చూపేలా,జిల్లాని అభివృద్ధి బాటలో నడిపేలా వార్తా కథనాలుండాలని జర్నలిస్టు మిత్రులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిజేఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు షేక్ సైదా కమిటీ సభ్యులతో కలిసి ఆర్డీఓను శాలువాతో సత్కరించారు.అనంతరం అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ప్రజల సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టిజేఏ ముందుంటుందని, జర్నలిస్టుల రక్షణ,సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో టీజేఏ జర్నలిస్టులు జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్ర చారి, షేక్ నవాబ్ జాని,నందిగామ నాగేందర్, మహమ్మద్ యాసిన్ బాబా,షేక్ జానిపాషా, షేక్ రహీం మౌలానా, మహమ్మద్ ఖయ్యూమ్,షేక్ నయీమ్, కొత్తపల్లి మధుసూదన్,పెందుర్తి సతీష్, కొమ్ము మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన నల్లగొండజిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ: నవంబర్: 21





మహిళా శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయి క్రీడా పోటీలను స్థానిక మేకల అభినవ స్టేడియం నందు జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి ఐఏఎస్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సువాస్ సెల్వాయి జీవితం వికలాంగులకు ఆదర్శమని అతడు టోక్యోలో జరిగిన పారా ఒలంపిక్స్ లో రెండుసార్లు మెడల్ సాధించి దేశానికి వన్నె తెచ్చారని కలెక్టర్ గారు అన్నారు అంగవైకల్యం అనేది ఎవరికి అడ్డు కాదని ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి వైకల్యం అడ్డు రాదని ఆమె అన్నారు ఈరోజు రేపు జూనియర్ మరియు సీనియర్ దివ్యాంగులకు ఆటల పోటీలను నిర్వహిస్తూ జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను ఈ నెల 25 నవంబర్ నుండి జరిగే రాష్ట్రస్థాయిలో దివ్యాంగుల ఆటల పోటీలకు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు జిల్లా స్థాయిలో జూనియర్ మరియు సీనియర్ దివ్యాంగులకు క్యారం చెస్ షాట్ పుట్ వీల్ చైర్ పరుగు పందెం పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు కలెక్టర్ స్వయంగా చెస్ గేమ్ లో పాల్గొని విద్యార్థిని విద్యార్థులతో ఉత్సాహాన్ని నింపడం జరిగింది దివ్యాంగుల పరుగు పందెం పోటీలను జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించడం జరిగింది దివ్యాంగ క్రీడా పోటీలలో సోదర సోదరీమణులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని ఇందులో దివ్యాంగులు ప్రభుత్వ శాఖలు మరియు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు భాగస్వామ్యంతో నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని కె.వి.కృష్ణవేణి జిల్లా యువజన క్రీడ అధికారి విష్ణుమూర్తి స్కూల్ గేమ్ ఫెడరేషన్ విమల సిడిపిఓలు నిర్మల, లావణ్య కుమారి,హరిత ఫిజికల్ డైరెక్టర్స్ సఖీ స్టాఫ్ సునీత, నాగమణి, ఐసిపియస్ సిబ్బంది గణేష్ కార్యాలయ సిబ్బంది వెంకట్ రెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల అన్నింటికీ పరిష్కారం 1912 టోల్ ఫ్రీ

సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ కంకటి మాధవ రావు
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించాలన్న సంకల్పంతో టోల్ ఫ్రీ నంబర్ 1912 అన్ని ట్రాన్స్ఫార్మర్ల పై ముద్రిస్తున్నామని పెద్దపల్లి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ కంకటి మాధవ రావు తెలిపారు.మరింత చేరువలో 1912 టోల్ ఫ్రీ నంబర్ 24/7 అందుబాటులో ఉంటుందని వ్యక్తం చేశారు. ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన ఈ టోల్ ఫ్రీ నంబర్ 1912 కు సంప్రదించాలని కోరారు. విద్యుత్ సమస్యల అన్నింటికీ పరిష్కారం 1912 టోల్ ఫ్రీ నంబర్ నిలుస్తుందని అన్నారు కార్పొరేట్ కార్యాలయం నుండి టోల్ ఫ్రీ నంబర్ సేవలు నిర్వహించబడుతున్నాయని అన్నారు.ప్రతి ఒక్క వినియోగదారుడు గుర్తుపెట్టుకునేలా టోల్ ఫ్రీ నంబర్ 1912 ను విస్తృతంగా ప్రచారం చేపడుతున్నామని చెప్పారు.ట్రాన్స్ఫార్మర్ల ఫేయిల్యూర్లు , విద్యుత్ సరఫరాలో ఏటువంటి ఇబ్బందులు తలెత్తిన , బిల్లులో ఏమైనా హెచ్చుతగ్గులు ఉన్న , ఫ్యూజ్ ఆఫ్ కాల్స్ , విద్యుత్ మీటర్ల మార్పు , అన్ని రకాల కొత్త సర్వీసుల మంజూరుకు సంబంధించిన పేరు మార్పు , క్యాటగిరి మార్పు , లోడ్ మార్పు తదితర సమస్యల కొరకు టోల్ ఫ్రీ నంబర్ 1912 సంప్రదించి సేవలు పొందగలరని కోరారు . ఇందులో భాగంగా విద్యుత్ వినియోగదారుడు ముందుగా 1912 కు ఫోన్ చేయగానే అట్టి ఫిర్యాదును స్వీకరించి, స్వీకరించిన ఫిర్యాదును నమోదు చేసి , నమోదు తాలూకు సమాచారాన్ని సంబంధిత అధికారికి వెళ్తుంది , అలాగే ఫిర్యాదు దారునికి మెసేజ్ రూపంలో సంబంధిత అధికారికి పంపడం జరుగుతుందని తెలుపుతారు. అట్టి ఫిర్యాదు ఆ అధికారి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటారన్నారు.1912 పై వచ్చిన ఫిర్యాదులను ఉన్నత స్థాయి అధికారులు సమీక్షను నిర్వహించడం జరుగుతుందన్నారు . సమీక్షా చేయడం వలన త్వరిత గతిన సమస్యలు పరిష్కారం అవుతాయాని వివరించారు . వినియోగదారుల ఫిర్యాదులు సత్వర పరిష్కారం కావడానికి టోల్ ఫ్రీ నంబర్లు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు.వినియోగదారుల అభిప్రాయం కూడా తీసుకోబడుతుందని అన్నారు అలాగే రైతులకు విద్యుత్ ప్రమాదాల పట్ల అతి జాగ్రత్తగా వ్యహరించాలని ఎట్టి పరిస్థితి లో కూడా విద్యుత్ సంబంధిత పనులు చేయకూడదని తెలుపుతున్నామని అన్నారు . విద్యుత్ అధికారుల దృష్టి కి తప్పనిసరిగా విద్యుత్ సమస్యలు తీసుకురావాలని కోరారు .

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుదాం

జడ్పీటీసీ నుండి సర్పంచ్ ల వరకు అన్ని పదవులకు పోటీ చేసి గెలవాల్సిందేరంగారెడ్డి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాల చారి ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో





కొందుర్గు మండల కేంద్రంలోని ఆర్యసమాజంలో నిర్వహించిన బీజేపీ క్రియాశీల సభ్యత్వ నమోదు అభియాన్ సమీక్షా సమావేశం మండల అధ్యక్షుడు బోయ కురుమయ్య అధ్యక్షతన జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాల చారి,, సభ్యత్వ నమోదు మండల ఇంచార్జి కక్కునూరి వెంకటేష్ గుప్తా గారు హాజరయ్యారు.ఈ సందర్భంగా భూపాల చారి మాట్లాడుతూ, ప్రతి పోలింగ్ బూత్లో మెజారిటీ సభ్యత్వాలు నిమగ్నం చేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు,సునాయాసమవుతుందని, ప్రతి పోలింగ్ బూత్లో ఇద్దరు క్రియాశీల సభ్యులను గుర్తించి వారి కృషి పెంచాలని సూచించారు.ఇక, వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ, క్రియాశీల సభ్యత్వం పొందిన వారికి పార్టీ పదవులు లేదా స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు పొందే అవకాశాలు ఉంటాయని గుర్తుచేశారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు గొల్ల రాజు, మైసగళ్ల రాజు, శ్రీశైలం, ఎదిర రాజు, విఠల్, భీమయ్య, హరీష్, నవీన్, కోరే వెంకటేష్, సాయిరాం, రవీందర్ రెడ్డి, మల్లేష్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం ద్వారా బీజేపీ స్థానిక సంస్థలలో తమ బలాన్ని పెంచేందుకు కృషి చేయాలని నిర్ణయించారు.



## పిఏం అజయ్ పథకానికి ఆసక్తి గల ఎస్సీ రైతులు దరఖాస్తు చేసుకోవాలి...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పీఎం అజయ్ పథకానికి ఆసక్తి గల ఎపి రైతులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ప్రభుత్వం ద్వారా వ్యవసాయ భూమి (కొనుగోలు లేదా అసైన్ భూములు) పొందిన షెడ్యూలు కులాల లబ్ధిదారులు ప్రధానమంత్రి అను సుచిత్ జాతి అభ్యుదయ యోజన పథకం కింద అట్టి భూములలో బోర్ వెల్స్ టూ గర్ల్స్ డ్రిల్లింగ్ చేసి నీటి వసతి కల్పించుటకు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం నందు దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు. ఆసక్తిగల ఎస్సీ రైతులు తమ దరఖాస్తు లతో పాటు పట్టాదారు పాసు పుస్తకం కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు ,రేషన్ కార్డ్ పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలను జత చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సక్రమంగా ధాన్యం దిగుమతి చేసుకోవాలి...జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఓపిఎంఎస్ వెబ్ సైట్ లో త్వరగా అప్ లోడ్ చేయాలి ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





రైస్ మిల్లులలో ధాన్యం దిగుమతి చేసే ప్రక్రియ సక్రమంగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులకు సూచించారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ మండలం పూసాల గ్రామంలో ఉన్న వసుంధర రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రైస్ మిల్లు కు అలాట్ ధాన్యం కోనుగోలు కేంద్రాలు, ఇప్పటి వరకు ఎంత ధాన్యం వచ్చింది, వాటి వివరాలను , రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యం సంబంధించి రైస్ మిల్లుల వద్ద త్వరగా దిగుమతి చేసుకునేలా చూడాలని, రైస్ మిల్లులు వద్ద ఎక్కువ సమయం ధాన్యం వాహనాలు వెయిట్ చేయకుండా చూడాలని, అవసరమైన మేర హమాలీలు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను త్వరితగతిన ఓపిఎంఎస్ వెబ్ సైట్ లో నమోదు చేయాలని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 24న మంథని లో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహణ.....

జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్
ప్రజా ప్రభుత్వం పిలిచింది కళా బృందం చే ప్రత్యేక కార్యక్రమం

మంథని శివ కిరణ్ గార్డెన్స్ లో ఏర్పాట్లుప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి : మంథని ప్రాంతంలో నవంబర్ 24న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నవంబర్ 24న రాష్ట్రం నుంచి ప్రజా ప్రభుత్వం పిలిచింది అనే కళా బృందం అంత డప్పుల నాగ రాజు సారథ్యంలో మంథని ప్రాంతానికి విచ్చేసి వివిధ కళా రూపాలలో ప్రభుత్వ కార్యక్రమాలు, గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను తెలుపుతూ కళా ప్రదర్శనలు చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నవంబర్ 24న మంథని శివ కిరణ్ గార్డెన్స్ లో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు ప్రజా ప్రతినిధులు హాజరవుతారని, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జోరుగా సాగుతున్న ప్రజా పాలన కళా యాత్ర...

రెండు బృందాలుగా ఏర్పడి కార్యక్రమాల నిర్వహణ
ప్రతి బృందం రోజుకు 3 గ్రామాల్లో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపల్లి జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ప్రజా పాలన కళా యాత్ర జోరుగా సాగుతుంది.ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు నవంబర్ 19 నుంచి డిసెంబర్ 7 వరకు ప్రతి రోజు 3 గ్రామాలలో పర్యటిస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, రైతు భరోసా, రైతు రుణమాఫీ యువతకు ఉపాధి అవకాశాలు, స్కిల్ యూనివర్సిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఇందిరా మహిళా శక్తి , 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 500 రూపాయల బోనస్ వంటి వివిధ ప్రభుత్వ కార్యక్రమాలను వివరిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.జిల్లాలోని ప్రతి మండల కేంద్రం మేజర్ గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ లను కవర్ చేసేలా జిల్లాలో ఉన్న 20 తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులను రెండు బృందాలుగా విభజించి ప్రతి బృందం రోజుకు మూడు ప్రాంతాల్లో కళా ప్రదర్శనలు చేసేలా కార్యాచరణ రూపొందించడం జరిగింది.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నవంబర్ 19న ప్రారంభమైన ప్రజాపాలన కళా యాత్ర కార్యక్రమం డిసెంబర్ 7 వరకు జరుగుతుంది. జిల్లాలో ఇప్పటి వరకు ఎలిగేడు ,రామగిరి మండలాల్లో ప్రజా పాలన కళా యాత్ర పూర్తి చేసుకుని, ప్రస్తుతం జూలపల్లి , కమాన్ పూర్ మండలాలో జరుగుతుంది

## డిసెంబర్ 3 లోగా టెక్నికల్ కోర్స్ పరీక్షలకు ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి. ..జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

డిసెంబర్ 3 లోగా టెక్నికల్ కోర్స్ పరీక్షలకు ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఎగ్జామినేషన్స్ సంచాలకులు టెక్నికల్ కోర్స్ పరీక్షలు జనవరి 2025 సంబంధించి లోయర్, హైయర్ గ్రేడ్ డ్రాయింగ్, టైలరింగ్ ఎంబ్రాయిడరీలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గుర్తించబడిన కేంద్రాలలో నిర్వహించబడతాయని తెలిపారు. 7వ తరగతి పరీక్షలు ఉత్తీర్ణులైన అభ్యర్థులు లోయర్ గ్రేట్ పరీక్షకు హాజరు కావడానికి అర్హులని, లోయర్ గ్రేట్ టెక్నికల్ పరీక్ష లేదా దీనికి సమానమైన ఉత్తీర్ణత సాధించిన వారు సంబంధిత ట్రేడ్ లో హయ్యర్ గ్రేడ్ పరీక్షకు హాజరు కావడానికి అర్హులని తెలిపారు.టెక్నికల్ కోర్స్ పరీక్షలకు హాజరు కావాలనుకునే అభ్యర్థులు ఆన్ లైన్ లో అధికారిక వెబ్ సైట్ %షషఃఎంవ్.వశ్రీఖఅస్త్రుఋఝ.స్త్రశీఙ.ఱఅ% లో డిసెంబర్ 3,2024 లోగా దరఖాస్తు చేసుకుని అట్టి డౌన్ లోడ్ చేసిన సమాచారము సంబంధించిన ఫారం లు సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జనవరి నాటికి మరో 950 ఎకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ పూర్తి చేయాలి. .. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

లాభసాటి పంట ఆయిల్ ఫామ్ సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలి
ఆయిల్ ఫామ్ సాగుకు డ్రిప్ సౌకర్యం కల్పన వేగవంతం చేయాలి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :






పెద్దపెల్లి జిల్లాలో మరో 950 ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కల ప్లాంటేషన్ జనవరి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ ఫామ్ మొక్కల గ్రౌండింగ్ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జనవరి నాటికి పెద్దపెల్లి జిల్లాలో కొత్తగా 950 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు మొక్కల ప్లాంటేషన్ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు ఆయిల్ ఫామ్ మొక్కల ప్లాంటేషన్ సాధన దిశగా వ్యవసాయ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు వచ్చిన రైతుల నుంచి మొక్కలకు, డ్రిప్ కోసం వెంటనే డీడీలు సేకరించాలని కలెక్టర్ తెలిపారు. డీడీలు సమర్పించిన రైతులకు మొక్కల సరఫరా, డ్రిప్ సౌకర్యం ఏర్పాటు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డి.హెచ్.ఎస్.ఓ జగన్మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సూపరింటెండింగ్ ఇంజనీర్ గా పదవి బాద్యతలు స్వీకరించిన.కంకటి మాధవ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



పెద్దపల్లి జిల్లా టి జి ఎన్ పి డి సి ఎల్ , ఎస్ ఈ గా పని చేసిన బొంకూరి సుదర్శనం నిర్మల్ జిల్లాకు బదిలి అయ్యారు.వారి స్థానం లో హన్మకొండ కార్పొరేట్ ఆఫీస్ లో క్వాలిటీ కంట్రోల్ విభాగం లో పని చేసిన కంకటి మాధవ రావు పెద్దపల్లి కి బదిలీ అయ్యారు. గురువారం కంకటి మాధవ రావు సూపరింటెండింగ్ ఇంజనీర్ ,పెద్దపల్లి జిల్లా పదవి బాద్యతలు చేపట్టారు.వీరు పెద్దపల్లి మండలం హనుమంతునిపేట వాస్తవ్యులు ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు ఆయన్ని సన్మానించారు మరియు సూపరింటెండెంట్ ఇంజనీర్ మాట్లాడుతూ,, విద్యుత్ ఉద్యోగులు అందరు సంస్థ అభివృద్ధి కి సహకరించాలని కోరారు.

## స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు పెంచాలి పల్నాటి యాదయ్య

బీసీ హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ కు వినతి పత్రం అందజేత
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 21 చిక్కిరి శ్రీకాంత్




స్థానిక సంస్థల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని బీసీ హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య కోరారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలని.. ఐదు శాతం జనాభాలేని వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం వలన బీసీలకు నష్టం కలుగుతున్నదని తెలిపారు. గురువారం ఆయన బీసీ హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కేతరాజు నర్సింహతో కలిసి బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పల్నాటి యాదయ్య మాట్లాడుతూ.. బీసీ కమిషన్ అధికారులు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా పర్యటన చేస్తున్న సందర్భంగా బీసీలకు కావాల్సిన వివిధ అంశాలపై విజ్ఞప్తులు సమర్పించినట్లు తెలిపారు. ముఖ్యంగా కుల గణన, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, చట్ట సభల్లో రిజర్వేషన్లు, మహిళా రిజర్వేషన్లు, పారిశ్రామిక రంగానికి సబ్సీడీలు, భూముల కేటాయింపులు చేయాలని కోరారు. అలాగే..విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగంలో బీసీల జనాభా దామాషా రిజర్వేషన్లు, బీసీ సబ్ ప్లాన్, బడ్జెట్లో వాటా, వివిధ కులవృత్తుల వారికి ప్రత్యేక సబ్సిడీ పథకాలు, బీసీ కులాల ఉత్పత్తులకు గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి ప్రత్యేకమైన సెజ్ లు, మార్కెటింగ్ సౌకర్యం వంటి అంశాలతో పాటు పలు సమస్యలు పరిష్కారించాలని పేర్కొంటూ విజ్ఞప్తి చేశామని వివరించారు. కార్యక్రమంలో మరబోయిన నరేందర్, సదానందం గౌడ్, గడ్డమీది నర్సింహా, ఆయిల యాదయ్య గౌడ్, ఆనంద్ గౌడ్, విజయానందం గౌడ్, పన్నడి శ్రీను, గోదెల రామకృష్ణ గౌడ్ పాల్గొన్నారు.

డిమాండ్లు ఇవే..

1. స్థానిక సంస్థల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలి. ఇప్పుడున్న 23 శాతం రిజర్వేషన్ బీసీ జనాభాకు ఏమాత్రం సరిపోదు.
2. వార్షిక బడ్జెట్లలో ప్రతి వార్షిక సంవత్సరం 50% బడ్జెట్ బీసీలకు కేటాయించాలి.
3. చట్టసభల్లో పార్లమెంటు అసెంబ్లీలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి.
4. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలి. ఐదు శాతం జనాభాలేని వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం వలన బీసీలు అత్యధికంగా నష్టపోతున్నారు కావున ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను పునః పరిశీలించాలి.
5. టిజిపిఎస్ఎస్సి 29 జీవోను రద్దు చేయాలి
6. మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు 50% సబ్ కోటా కేటాయించాలి.
7. మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాసెస్ వారిని సబ్ క్యాటగిరీ చేసి వారి జీవన ప్రమాణాల పెంపొందించేందుకు తగు చర్యలు తీసుకోవాలి.
8. పారిశ్రామిక పాలసీలలో అన్ని అంశాల్లో ఇన్పుట్ సబ్సిడీ, ప్లాట్ల కేటాయింపులలో కనీసం 50% కేటాయించాలి. బీసీ మహిళలకు 50 శాతం కేటాయించాలి.
9. బీసీ కులవృత్తుల ఆధునికరణకు, ఇతర రంగాలలో బీసీల ఆర్థిక ఎదుగుదలకు బీసీలకు ప్రత్యేక నటి ప్లాన్ కేటాయించాలి.

10, సంచర జాతులకు, మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాసెస్ (ఎంబీసీ)లకు ప్రత్యేకముగా రిజర్వేషన్లు వారి జనాభా నిష్పత్తిలో వర్గీకరించి అమలు చేయాలి.

11. బీసీ సంక్షేమ పథకాలలో, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులలో 50% కేటాయించాలి.
12. గురుకుల అడ్మిషన్లలో ఇతర రెసిడెన్షియల్ పాఠశాల అడ్మిషన్లలో 50% కేటాయించాలి.
13. అన్ని జిల్లాలలో బీసీలకు స్టడీ సెంటర్లు ఏర్పాటు చేయాలి. కోచింగ్, ఉచిత రెసిడెన్షియల్ వసతి కల్పించాలి.
14. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు స్కాలర్షిప్లు పెంచాలి, పూర్తి రియంబర్స్మెంట్ చెల్లించాలి. మరియు పాత బకాయిలను తక్షణమే విడుదల చేయాలి. వసతి గృహాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి. సొంత భవనాలు నిర్మించాలి. 15. కామారెడ్డి డిక్లరేషన్ లో పొందుపరిచిన విధంగా బీసీలకు కాంట్రాక్టులలో 42% వాటా కల్పించాలి.16-కులవృత్తుల/ చేతివృత్తుల ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి ప్రతి మండల, జిల్లా కేంద్రాల్లో రాష్ట్ర రాజధానిలో ప్రత్యేక షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణం చేసి వస్తులను అమ్ముకునే సౌకర్యం కల్పించాలి. స్థానిక సమస్త ఎన్నికలో బిసి లకు 50% రిజర్వేషన్లు కల్పించాలని కోరుతున్నాము.

## మత్స్యకార దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ప్రతినిధి:

ఈరోజు ఖిలావరంగల్ తూర్పు కోటలో పోచమ్మ గుడి దగ్గర మత్స్యకార దినోత్సవం సందర్భంగా మత్స్యకార సొసైటీ అధ్యక్షులు శ్రీ సంగరబోయిన చందర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిరబోయిన ఎల్లయ్య సార్ సారంగపాణి సుధాకర్ బోళ్ల సూరయ్య మొద్దు సూరయ్య సంగారబోయిన విజయ్ బోయిని ప్రసాద్ బంగారి దయాకర్ కొలువుల శ్రీను సిరబోయిన రాజు గిరి రవి బైరి సతీష్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# వికలాంగుల హక్కుల కోసం ఉద్యమం:

ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షుడు అశన్నగారి భుజంగారెడ్డి
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షుడు అశన్నగారి భుజంగారెడ్డి వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా నవంబర్ 20నుంచి డిసెంబర్ 9 వరకు ఉద్యమం చేయనున్నట్లు ప్రకటించారు. డిసెంబర్ 9న "ఛలో హైదరాబాద్" నిర్వహించి వికలాంగుల హక్కుల కోసం గళమెత్తాలని పిలుపునిచ్చారు.ముఖ్య డిమాండ్లు:. వికలాంగుల పెన్షన్‌ను రూ. 6,000కు పెంచాలి.. పెండింగ్‌లో ఉన్న ఆసరా పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలి.. వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా బలోపేతం చేయాలి.. 33 జిల్లాల్లో వికలాంగుల సంక్షేమ శాఖలో ఉద్యోగులను నియమించాలి.. శరీరక వికలాంగుల రోస్టర్‌ను 10 లోపు తగ్గించాలి. . తీవ్ర వైకల్యం కలిగిన వారికి రూ. 25,000 ప్రత్యేక అలావెన్స్ అందించాలి.. వికలాంగుల ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం అందించాలి.. రాష్ట్రంలోని వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలి.. వికలాంగుల సంక్షేమానికి బడ్జెట్‌లో 5% నిధులు కేటాయించాలి. . స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి.. ఆసరా పథకానికి రిజెక్ట్ అయిన సర్టిఫికెట్‌లను పునరుద్ధరించాలి.. నామినేటెడ్ ఎరిజర్వేషన్ అమలు చేయడానికి చట్టం చేయాలి.ప్రభుత్వంపై విమర్శలు:అశన్నగారి భుజంగారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వికలాంగుల పెన్షన్ పెంపుకు హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన 11 నెలలు గడుస్తున్నా, హామీలను అమలు చేయకపోవడం విచారకరమన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 34ను అమలు చేయకపోవడం, కాలయాపన చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.ఉద్యమ కార్యక్రమాలు:గ్రామ సెక్రటరీల వినతిపత్రాల రూపంలో ప్రభుత్వానికి డిమాండ్లు తెలియజేస్తున్నారు.ఫరూఖ్‌నగర్ మండలం చించోడ్ గ్రామం నుండి ఉద్యమం ప్రారంభమైంది. చివరగా డిసెంబర్ 9న ఛలో హైదరాబాద్ నిర్వహించనున్నారు.ప్రముఖుల పాల్గొనడం:ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చేగురి శేఖర్ గౌడ్, మహమ్మద్ గౌస్, శ్రీను, రహీమ్, తదితరులు పాల్గొన్నారు. 44 లక్షల ఆసరా లబ్ధిదారులు మరియు కొత్త పెన్షన్ల కోసం 24.85 లక్షల మంది సమర్థంగా ఉద్యమంలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు."ఈ ఉద్యమం వికలాంగుల హక్కుల సాధనకు ఒక మైలురాయిగా నిలుస్తుంది" అని భుజంగారెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.

# జనవిజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబరాలు.

శివంపేట ప్రజా గుంతక న్యూస్, నవంబర్ 21:



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక తెలంగాణ శివంపేట మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి ప్రతిభా పోటీ పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షకు శివంపేట మండల పరిధిలోగల 13 ప్రభుత్వ మరియు ప్రైవేటు పాతషాలల నుంచి పాఠశాల స్థాయి చెకుముకి ప్రతిభా పరీక్షలో మొదటి స్థానం పొందిన 36 మంది విద్యార్థులు మండల స్థాయి పోటీలకు హాజరు కావడం జరిగింది. ఈ జనవిజ్ఞాన వేదిక తెలంగాణ చెకుముకి మండల స్థాయి ప్రతిభ పోటీలలో పోటీలలో ప్రభుత్వ పాఠశాలల తెలుగు మీడియం క్యాటగిరీలో స్థానంలో నిలిచిన పాఠశాల జడ్పీహెచ్ఎస్ గోమారం, ద్వితీయ స్థానము జెడ్పిహెచ్ఎస్ పెద్దగొట్టిముక్ల, ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం క్యాటగిరీలో ప్రథమ స్థానము నిలిచిన పాఠశాల జడ్పీహెచ్ఎస్ చిన్నగొట్టిముక్ల, ద్వితీయ స్థానంలో జడ్పిహెచ్ఎస్ కొంతనపల్లి ప్రైవేటు పాఠశాల ఇంగ్లీష్ మీడియం క్యాటగిరి లో ప్రథమ స్థానంలో సత్యం విద్యమందిర్, మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన పాఠశాలలు నవంబర్ 28వ తేదీన జరిగే జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ ప్రతిభ పోటీలలో షివ్వంపెత్ మండలమ్ నుండి ప్రాతినిధ్యం వహించుటకు అర్హత సాధించాయి. గ్రామీణ స్థాయిలో గల విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి, సమాజంలో గల మూఢనమ్మకాలను పారద్రోరానికి, సైన్స్ పట్ల అభిరుచిని పెంపొందించడానికి, జన వేదిక తెలంగాణ చేస్తున్నటువంటి కార్యక్రమాలు హర్షనీయమైన అని ఎంఈఓ బుచ్య నాయక్ కొనియాడారు. మరియు చెకుముకి ప్రతిభ పోటీలు విద్యార్థుల్లోని శాస్త్రీయ దృక్పథాన్ని, పోటీ తత్వాన్ని పొందించడానికి ఉపకరిస్తాయని తెలిపారు. ప్రతి విద్యార్థి చిన్నప్పటినుండి ఆర్థిక ఆలోచనను, శాస్త్రియ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, మనకి తెలిసిన పదిమందికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి బుచ్య నాయక్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుబాలచంద్రమ్,జనవిజ్ఞాన వేదిక మండల శాఖ అధ్యక్షులు బి చంద్రశేఖర్ , ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి , జనవిజ్ఞాన వేదిక కార్యకర్తలు ,దయానంద్ రెడ్డి,నారాయన్ గౌడ్ దేవకృప,మానసాదేవి, మరియు మండలంలో గల సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హైడ్రాతో రియల్ ఎస్టేట్ రంగం ఒక్కసారిగా కుప్పకూలి కుదిలైంది

పదివేలు కట్టిన ఎల్ఆర్ఎస్ పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి  ఎకరంలోపు వెంచర్లకు నాలా కన్వెన్షన్ మీద రిజిస్ట్రేషన్ చేయాలి.  సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు, తెలంగాణ  జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్ .




ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్21) సూర్యాపేట: ప్రభుత్వం తెచ్చిన హైడ్రాతో రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ముందంజలో ఉన్న రియల్ ఎస్టేట్ రంగం ఒక్కసారిగా కుప్పకూలి కుదేలైందని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని నమ్ముకున్న నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. చిన్నచిన్న పెట్టుబడులు పెట్టి వ్యాపార రంగాన్ని నమ్ముకున్న చిరు వ్యాపారస్తులు కూడా రియల్ ఎస్టేట్ రంగం కుదేలై నష్టపోతున్నారని చెప్పారు. హైడ్రా రాక ముందు రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ప్రతి కార్యాలయంలో 300 వరకు రిజిస్ట్రేషన్లు జరిగేవని కానీ నేడు 100కు మించడం లేదని వాపోయారు. రియల్ ఎస్టేట్ రంగంతో ప్రభుత్వానికి 18,500 కోట్ల ఆదాయం రావలసి ఉండగా కేవలం 12,000 కోట్లలు రూపాయలు మాత్రమే ఆదాయం వస్తుందని తెలిపారు. ప్రభుత్వానికి రియల్ ఎస్టేట్ రంగం ద్వారా తక్కువ ఆదాయం వస్తుందని అధికారుల గణాంకాలే చెబుతున్నాయని చెప్పారు. ఎకరంలోపు ఉన్న పాత వెంచర్ల భూములను ప్రభుత్వం రిజిస్ట్రేషన్లు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఎల్ఆర్ఎస్ కోసం పదివేల రూపాయలు చెల్లించిన ప్రతి ఒక్కరికి నూతన మార్గదర్శకాలు తీసుకొచ్చి ప్రభుత్వం రిజిస్ట్రేషన్లు చేసి న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించి వెంటనే చెరువుల పక్కన బఫర్ జోన్లు, ఎఫ్టిఎల్ జోన్లు నిర్ధారించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల సొంత భవనాలు  లేకుండా రిజిస్ట్రేషన్ కార్యాలయాలు నడుస్తున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పక్కాభవనాలు నిర్మించాలని పంతంగి వీరస్వామి గౌడ్ చెప్పారు. హైదరాబాద్‌బి విజయవాడ జాతీయ రహదారికి మధ్యలో ఉన్న సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఐటీ హబ్ ను ఇండస్ట్రియల్ పార్కులను ప్రారంభించాలని ఈ విషయాన్ని జిల్లా మంత్రులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, జిల్లా కార్యదర్శి మండాది గోవర్ధన్ గౌడ్, పట్టణ గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, పట్టణ కార్యదర్శి ఐతగాని మల్లయ్య గౌడ్, సహాయ కార్యదర్శి ఆకుల మారయ్య గౌడ్, పట్టణ ఉపాధ్యక్షుడు ఖమ్మం పాటీ అంజయ్య గౌడ్, సారగండ్ల కోటేష్, పట్టేటి కిరణ్, నీలయ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాని అభివృద్ధి బాటలో  నడిపేలా జర్నలిస్టు మిత్రులు కృషి చేయాలి

టీజేఏ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ ను ప్రారంభించిన ఆర్డీవో శ్రీనివాసులు
ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్21) సూర్యాపేట:




జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఇందిరా చౌక్ వద్ద తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ వ్యవస్థాపకులు ఎన్.యు.జే(ఐ) మాజీ జాతీయ అధ్యక్షుడు ఉప్పల లక్ష్మణ్, టీజేఏ రాష్ట్రఅధ్యక్షులు రమణారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాథ్, టిజేఏ నల్గొండ జిల్లా అధ్యక్షుడు వాసుదేవరావుల ఆదేశాల మేరకు టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ అధ్యక్షుడు షేక్ సైదా ఆధ్వర్యంలో గురువారం  హుజూర్ నగర్ రాజ్యసభ మండలాధికారి  శ్రీనివాసులు ముఖ్య అతిథి గా పాల్గొని టీజేఏ జిల్లా కమిటీ ప్రెస్ క్లబ్‌కార్యాలయాన్ని ప్రారంభించి కేక్ కట్ చేసి జిల్లా కమిటీ జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి జర్నలిస్టుల కార్యాలయం హుజూర్ నగర్ నియోజకవర్గంలో పెట్టడం శుభ పరిణామమని జిల్లా వ్యాప్తంగా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు, జిల్లాని అభివృద్ధి బాటలో  నడిపేలా జర్నలిస్టు మిత్రులు కృషి చేయాలని జర్నలిస్టు మిత్రులందరికీ శు భాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా టిజేఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు షేక్ సైదా కమిటీ సభ్యులతో కలిసి ఆర్డీవోను శాలువాతో సత్కరించారు. అనంతరం అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ప్రజల సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టిజేఏ ముందుంటుందని,జర్నలిస్టుల రక్షణ,సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో టీజేఏ జర్నలిస్టులు జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్ర చారి, షేక్ నవాబ్ జాని,నందిగామ నాగేందర్, మహమ్మద్ యాసిన్ బాబా,షేక్ జానిపాషా, షేక్ రహీం మౌలానా, మహమ్మద్ ఖయ్యుమ్,షేక్ నయీమ్, కొత్తపల్లి మధుసూదన్,పెందుర్తి సతీష్, కొమ్ము మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులను బిసి-డి గ్రూప్ నుండి బిసి- ఏ గ్రూపులోకి మార్చండి

/పాశం సంజయ్ బాబు జిల్లా మత్స్యపరిశ్రామిక సహకార సంఘాల జిల్లా అధ్యక్షులు
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



ప్రపంచ మత్స్యకారుల దినోత్సవంమరియు ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం మత్స్యపారస్రామిక సహకార సంఘం భవనం వద్ద జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు పాశం సంజయ్ బాబు ఆధ్వర్యంలో జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి  సంజయ్ బాబు ముదిరాజ్ మాట్లాడుతూ వెనుకబడిన ముదిరాజ్ జాతిని ముందుకు నడిపించడం కోసం యువతరాన్ని అభ్యుదయ మార్గంలోనికి తీసుకురావడం కోసం నిరంతరం పాటుపడతానని మత్స్యకారుల అభివృద్ధి కోసం ఎల్లవేళలా తోడ్పాటు అందించి విద్యా ఉద్యోగం మరియు మనకు రావలసిన న్యాయపరమైన హక్కుల కోసం రాజ్యాధికార రిజర్వేషన్ల కోసం మరియు ముదిరాజులను బీసీ డీ గ్రూపు నుండి బిసి ఏ గ్రూపులోనికి మార్చాలని ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు పాశం కృష్ణయ్య ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి పాశం రఘుపతి ముదిరాజ్ మాజీ కార్యదర్శి పాశం శ్రీనివాస్ ముదిరాజ్ డైరెక్టర్లు పాశం లింగస్వామి ముదిరాజ్ పాశం యుగంధర్ ముదిరాజ్ పాశం శ్రీను ముదిరాజ్ పాశం జంగయ్య ముదిరాజ్ పాశం రాజు ముదిరాజ్ సభ్యులు పాశం అంజయ్యముదిరాజ్ పాశంమహేష్ముదిరాజ్ పాశం వెంకటేశంముదిరాజ్ జనమోని శ్రీను ముదిరాజ్ మన్యం శంకర్ ముదిరాజ్ పాశం రాజేష్ ముదిరాజ్ పాశం నరసింహ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మైనార్టీస్ స్టడీ సర్కిల్ రెండు ఉచిత ఫుల్ లెంగ్త్ మాక్ టెస్ట్...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర మైనార్టీస్ స్టడీ సర్కిల్ - కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్, హైదరాబాద్ చే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-2 కు సంబంధించిన రెండు ఉచిత ఫుల్ లెంగ్త్ మాక్ టెస్ట్ లను డిసెంబర్ 02, 03, 09 మరియు 10 తేదిలలో ఉదయం 10:30 ఉదయం నుండి సాయంత్రం 4.30 సాయంత్రం వరకు నిర్వహించబడును, కావున పెద్దపల్లి జిల్లాలో గ్రూప్-2 పరీక్ష కొరకు అప్లై చేసుకున్న మైనారిటీ యువతీ యువకులకు అనగా (ముస్లిం, క్రిస్టియన్, సిఖ్, జైన్, పార్సీ మరియు బుద్ధిస్ట్) అభ్యర్థులు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, పెద్దపల్లి కార్యాలయములో నవంబర్ 29 లోగా ధరఖాస్తులు చేసుకోగలరు. ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు అని జే. రంగా రెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎఫ్ఎసి పెద్దపల్లి కోరినారు.

## క్రిస్మస్ పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్21) సూర్యాపేట:



క్రిస్మస్ పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సూర్యాపేట జిల్లా పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ అన్నారు.పట్టణ కేంద్రం నందు శాంతినగర్ తన నివాసం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ పండుగను అదికారికంగా నిర్వహించాలని కోరుతూ, గత ప్రభుత్వం ఒక్కోక్క నియోజకవర్గమునకు క్రిస్మస్ పండుగ సందర్భంగా (ఫీస్ట్) ప్రేమ విందు కార్యక్రమమునకు రెండు లక్షల రూపాయలు ఇచ్చిందని,ఆలాగే పేద క్రైస్తవులు సంతోషం గా పండుగ జరుపుకోవాలని ఒక్కొక్క నియోజకవర్గంనకు 1000 జతల వస్త్రాలు అందించిందని,ఆ విధముగానే ఈ సంవత్సరం కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఎక్కువ బడ్జెట్ కేటాయించి అధికారికంగా పాత సంప్రదాయాన్నే కొనసాగించాలని అన్నారు.

## దళారులను అరికట్టాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:



ఎటువంటి మార్కెటింగ్ లైసెన్స్ లేకుండా ధాన్యం, పత్తి కొనుగోలు చేసే దళారులను అరికట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏవీఎస్పీ డివిజన్ నాయకులు సోందే మల్లు దొర అధికారులను డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికి వచ్చిన తర్వాత పంట అమ్మకం విషయంలో దళారుల చేతిలో అనేక రకాలుగా రైతులు మోసపోతున్నారని, ఇటువంటి దళారులను గుర్తించడంలో అధికారులు విఫలమవుతున్నారని, వారిపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్లే రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని, దళారులు తప్పుడు కాటాలతో రైతులను మోసం చేస్తున్నారని, ఈ విషయంపై వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి ఏ సెక్టార్ పరిధిలోని ఏఈవోలు ఆ సెక్టర్లో తనిఖీలు నిర్వహించి అమాయక గిరిజన రైతులను మోసం చేసే దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజన రైతులు కూడా ఇటువంటి దళారులతో అప్రమత్తంగా వ్యవహరిస్తూ, కాటాలను సరిచూసుకొని వారి పంటలను అమ్ముకోవాలని రైతులకు సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం తరపున పత్తి, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటను ప్రభుత్వం గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి త్వరితగతిన రైతులకు సొమ్ము చెల్లించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో రేసు ఆదినారాయణమూర్తి, కోరం బొర్రయ్య, కారం గోపాల్, కుర్సం చెన్నయ్య, మోహన్, రామ చిట్టి తదితరులు పాల్గొన్నారు.



## నియోజవర్గంలో నేడు ఎమ్మెల్యే పర్యటన

ప్రజా గొంతుక (మెదక్ ప్రతి నిది):
ఈ రోజు . 22.11.2024 శుక్రవారం రోజు పర్యటన వివరాలు:

1. సా. 4.00 లకు చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ గారు అందజేస్తారు.
2. సా. 5.00 లకు పాపన్నపేట మండలం లోని మొదళ్ళకుంట తాండాలో నిర్వహించే దసరా కార్యక్రమం లో ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ గారు పాల్గొంటారు.

## ఆందోల్ మైసమ్మ హుండీ లెక్కింపు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం, దండు మల్కాపూర్,గ్రామం చౌటుప్పల్ మండలం యాదాద్రి భువనగిరి జిల్లా. గురువారం రోజున దేవస్థాన హుండీ విప్పి లెక్కించగా 4 నెలల 20 రోజులకు గాను 14, 96,475 రూపాయలు రావడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ పర్యవేక్షకులు కే ఏడుకొండలు, సల్వాది మోహన్ బాబు కార్యనిర్వాణాధికారి ,సత్తిరెడ్డి జూనియర్ అసిస్టెంట్, అర్చకులు శివప్రసాద్ శర్మ, సేవా సమితి వారు , సిబ్బంది, మరియు భక్తులు పాల్గొన్నారు

## 41వ డివిజన్లో సంక్షేమ పథకాలు ప్రచారంలో కార్పొరేటర్ పోశాల.పద్మ స్వామి గౌడ్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:





వరంగల్ తూర్పు నియోజకవర్గం 41 వ డివిజన్లో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల బృందం పర్యటించారు.ఈ సందర్భంగా 41 వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా తన వంతు సహకారం ఉంటుందని కళాకారుల బృందం చే పాటలు పాడిస్తూ ప్రభుత్వ పథకాలు ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు గొంగళ్ల.సాంబయ్య,వంచనగిరి.రాజు,గొంగళ్ల.రాజ్ కుమార్ మరియు అంకం.రామనందం బృందం అరవింద్,రామకృష్ణ,భరత్,ఆనందం,అనిత,విజయ్,హరిత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఎస్ బి వి పి 2024లో మండల విద్యార్థుల ప్రతిభ

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:




52వ రాజ్య స్థరియా బాల్ వైజ్ఞానిక ప్రదర్శనలో దుమ్ముగూడెం మండలం నారాయణరావుపేట ఆశ్రమ పాఠశాల విద్యార్థులు చక్కని ప్రతిభను కనబరిచారు. ఈనెల 18, 19, 20 తారీకులలో అన్నపురెడ్డిపల్లి లో నిర్వహించిన ఆర్ఎస్బీవీపీ 2024లో ఫోకల్ టీం విభాగంలో సైన్స్ అండ్ టెక్నాలజీ సస్టైనబుల్ ఫ్యూచర్ అంశంపై జిల్లా స్థాయి లో ఐటిడిఏ ఆశ్రమ పాఠశాలల నుండి దుమ్ముగూడెం మండలం నారాయణరావుపేట ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి కంగాల రాకేష్ వర్ధన్ మొదటి బహుమతిని సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుంజ శ్రీనివాస రావు, ఉపాధ్యాయుడు సర్వేష్ దొర నాగభూషణం, కోటేశ్వరరావు, బాలాజీ, గైడ్ ఉపాధ్యాయులు సురేష్, రవి, కళ్యాణి, డిప్యూటీ వార్డెన్ మల్లం వెంకటేష్, సుభద్ర, శ్యాం, హరిలాల్, కృష్ణ, పిఈటి వెంకటేష్, విద్యార్థి తల్లి దండ్రులు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ నిజజీవితంలో ఈ ప్రాజెక్టు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని విద్యార్థులందరూ, సైన్స్ పరికరాలను ఉపయోగించి వృద్ధిలోకి రావాలని విద్యార్థులకు సూచించారు.




## నిరుపేద వికలాంగురాలికి రావుల చేయూత

ప్రజా గొంతు పెబ్బేరు

పెబ్బేరు మండలంలోని యాపర్ల గ్రామానికి చెందిన మాల మహేశ్వరికి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖరరెడ్డి ఆర్థిక సహాయం తో గురువారం కుట్టు మిషన్ ను అందజేశారు. వివరాల్లోకి వెళితే యాపర్ల గ్రామానికి చెందిన మాల మహేశ్వరికి గ్రహణమొర్రి చెవులు సరిగ్గా వినపడవు, అదేక్రమంలో మాటలు సరిగ్గా రావు. తన పెన్షన్ డబ్బులలో నెలకు వేయి రూపాయలు ఇస్తామని కుట్టుమిషను యిప్పించమని స్థానికంగా ఉన్న ఓ పాత్రికేయుడిని అడిగింది. ఆ పాత్రికేయుడు నీ డబ్బులు ఏమొద్దులే అమ్మ అని ,ఇట్టి విషయం తెరాస యువనాయకుడు వడ్డె రమేష్ దృష్టికి తీసుకొచ్చారు.తను మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖరరెడ్డి గారి దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి ఆర్థిక సాయం అందించారు. కష్టకాలం లో ఆదుకునేవారే నిజమైన నాయకులు అంటూ రావుల చంద్రశేఖర్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.యాపర్ల మాజీ సర్పంచ్ ఆనంద్, అడ్వకేట్ కిషోర్ కుమార్ రెడ్డి లు కుట్టుమిషన్ ను మహేశ్వరికి అందించారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి, మునిస్వామి, రామకృష్ణ, గోఖారి, రవిగౌడ్, అంజి, బాలకృష్ణ, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## కోడి ముందా? గుడ్డు ముందా?

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ఇంతకాలం కోడి ముందా? గుడ్డు ముందా?అంటే చెప్పడం కష్టం అని భావించే వాళ్లం.క్రిటికల్ సమయాల్లో కోడి ముందా?గుడ్డు ముందా?అంటే ఏం చెప్తాం?అనే వాళ్లం.కానీ, శాస్త్రవేత్తలు ఈ చిక్కు ప్రశ్నకు సమాధానం వెతికారు. గుడ్డు కాదు,కోడే ముందు అని తేల్చారు.ఒకప్పుడు పక్షులు, సరీసృపాలు గుడ్లు పెట్టడానికి బదులుగా పిల్లలకు జన్మనిచ్చేవని తేల్చారు. జెనీవా విశ్వవిద్యాలయం లోని జీవ రసాయ శాస్త్రవేత్త మెరైన ఒలివెట్టా నేతృత్వంలోని బృందం ఈ విషయాన్ని వెల్లడించింది.బిలియన్ సంవత్సరాలకు పైగా ఉనికిలో ఉన్న ఇఛ్థియోస్పోరియన్ సూక్ష్మజీవి అయిన క్రోమోస్ఫెరా పెర్కిన్సీ అనే ఏకకణ జీవి అధ్యయనం ఆధారంగా పరిశోధకులు కోడే ముందు అని తేల్చారు.కోడి గుడ్లు పెట్టడానికి ముందు పిండం లాంటి నిర్మాణాలను ఏర్పరుచుకునే సామర్థ్యం జంతువుల ఆవిర్భావానికి ముందే ఉండవచ్చని పరిశోధకులు తేల్చారు. పరిస్థితులు అనువుగా మారే వరకూ అవి తమ పిల్లలను గర్భంలోనే దాచుకొనేవని కనుగొన్నారు. స్విస్ ఫెడరల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన బయోకెమిస్ట్ ఒమయా డుడిన్ సైతం కోడి ముందా?గుడ్డు ముందా?అనే విషయంపై కీలక విషయాలు వెల్లడించారు."సి.పెర్కిన్సీ ఒక ఏకకణ జాతి అయినప్పటికీ, భూమిపై మొదటి జంతువులు కనిపించకముందే జాతులలో బహుళ సెల్యులార్ కోఆర్డినేషన్,డిఫరెన్సియేషన్ ప్రక్రియలు ఉన్నట్లు వెల్లడిస్తున్నది.పెర్కిన్సీ పాలింటోమీ అనే ప్రక్రియకు లోనవుతుంది.ఇది జంతువుల పిండం అభివృద్ధి ప్రారంభ దశలను పోలి ఉంటుంది.ఆ తర్వాత నెమ్మదిగా గుడ్డుగా మారినట్లు తెలిపారు.

## గతం కంటే 60 శాతం అధికంగా ధాన్యం కొనుగోలు...జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



నవంబర్ 21 నాటికి గత సంవత్సరం 45 వేల 539 మెట్రిక్ టన్నుల వడ్ల కొనుగోలు
ప్రస్తుత సంవత్సరం 72 వేల 951.8 మెట్రిక్ టన్నుల వడ్ల కొనుగోలు పూర్తి

ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి :

జిల్లాలో గత సంవత్సరం కంటే 60 శాతం అధికంగా ధాన్యం కొనుగోలు నేటికీ పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. పెద్దపెల్లి జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2023 లో నవంబర్ 21 నాటికి 6512 మంది రైతుల నుంచి 100 కోట్ల 30 లక్షల విలువ గల 45 వేల 439 .28 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 1762 మంది రైతులకు 25 కోట్ల పది లక్షల నగదు చెల్లించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024 లో నవంబర్ 21 నాటికి గత ఏడాది కంటే 60% అధికంగా ధాన్యం కొనుగోలు చేయడమే కాకుండా కొనుగోలు చేసిన ధాన్యంలో 73% రైతులకు వడ్ల డబ్బులు చెల్లించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత సంవత్సరం ఇప్పటి వరకు 11 వేల 193 మంది రైతుల నుంచి 72 వేల 951.8 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 8356 మంది రైతులకు 123 కోట్ల 75 లక్షల పైగా ధాన్యం డబ్బులు చెల్లించామని కలెక్టర్ తెలిపారు.భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకుని వస్తే వెంటనే కొనుగోలు చేస్తున్నామని, నాణ్యత ప్రమాణాలను పరీక్షించి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## 50 పడకల భవన నిర్మాణానికి ప్రణాళికలు తయారు చేయాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి వద్ద మరో 50 పడకల భవన నిర్మాణానికి సంబంధించి ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులకు సూచించారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో జరుగుతున్న భవన నిర్మాణాల పురోగతి , టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి పనుల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ గోదావరిఖని జనరల్ ఆసుపత్రి, మంథని, పెద్దపల్లి, నంది మేడారం పరిధిలో జరుగుతున్న ఆసుపత్రి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనుల స్థితిగతుల పై సమీక్షించిన కలెక్టర్ వేగవంతంగా వాటిని పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు జారీ చేశారు.అనంతరం పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రి ను తనిఖీ చేసిన కలెక్టర్ స్థలం అందుబాటులో ఉన్నందున మరో 50 పడకల భవన నిర్మాణానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి ..ఎస్ ఇ దేవేందర్, డీఈ రవీందర్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

గుర్రంపోడు మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి చరణ్ చేతుల మీదుగా విద్యార్థులకు డిక్షనరీస్,ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలు,నోటు పుస్తకాలు,ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నోముల యాదగిరి,పీఆర్టీయు అధ్యక్ష కార్యదర్శులు ఎండీ గౌస్ మొయినుద్దీన్,వద్దిరెడ్డి మధుసూదన్ రెడ్డి,విశ్రాంత ఉపాధ్యాయులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఒలింపిక్ సంఘం ఎన్నికల్లో ఓటేసిన జిల్లావాసులు

ప్రజా గొంతుక న్యూస్/కరీంనగర్




తెలంగాణ రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాకు చెందిన పలు క్రీడా ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ మేరకు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలోని ఒలింపిక్ భవన్ లో గురువారం తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలు గురువారం జరిగాయి. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాకు చెందిన ఒలింపిక్, రాష్ట్ర క్రీడా సంఘాలకు చెందిన గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, నందెల్లి మహిపాల్ , మహ్మద్ కరీం, వై ఉపేందర్ రావు, సిలివేరి మహేందర్ లు తమ ఓటును వినియోగించుకున్నారు. గత ఐదు ఆరు నెలల నుంచి ఒలంపిక్ సంఘం ఎన్నికలపై సందిగ్ధం నెలకొనగా ఎట్టకేలకు గురువారం ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఒలంపిక్ సంఘం ఎన్నికల్లో ఉమ్మడి జిల్లా వాసులు ఓటు వేయడం విశేషం. అంతకుముందు జరిగిన తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో వీరు పాల్గొన్నారు.

## ఐఏయల్ రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ.




ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో ఈనెల 30న హన్మకొండలో నిర్వహించనున్న రాష్ట్ర మహాసభకు సంబంధించిన పోస్టర్ ను గురువారం సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులతో కలిసి ఆవిష్కరించారు. "భారత రాజ్యాంగం", "వృత్తిలో నీతి శాస్త్రం" అనే అంశాలపై ఈనెల 30న, డిసెంబర్ 1న హన్మకొండ లోని హరిత హోటల్ లో రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులకు సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర మహాసభ ప్రచార కమిటీ కో ఆర్డినేటర్లు మెరుగు సుభాష్, కొత్తపల్లి చిరంజీవి లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఎజిపి దూడం ఆంజనేయులు, న్యాయవాదులు ఆవుల లక్ష్మి రాజం, మేకల తిరుపతిరెడ్డి, ఆవునూరి సత్యనారాయణ, వేపూరి తిరుపతి, సామల రాజేంద్రప్రసాద్, ఆవుల శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మత్స్యకార దినోత్సవం:

ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ అంబేద్కర్ గ్రౌండ్ లో ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవం ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకొని, తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్ అంబేద్కర్ గ్రౌండ్ వద్ద ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ స్టాల్స్‌ను ప్రారంభించారు.గౌరవ అతిథులుగా ఆల్ ఇండియా ఫిషర్మెన్ కాంగ్రెస్ జాతీయ చైర్మన్ అర్మ్‌స్ట్రాంగ్ ఫెర్నాండో, ముఖ్య అతిథులుగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మరియు సీనియర్ కాంగ్రెస్ నేత మాజీ పీసీసీ అధ్యక్షుడు హన్మంతరావు హాజరై ఈ ఉత్సవాన్ని మరింత ప్రాముఖ్యంగా మార్చారు.ఈ సందర్భంగా తెలంగాణలోని ప్రముఖ మత్స్యకారులకు ఉత్తమ సేవా పత్రాలను, అలాగే రాష్ట్ర మత్స్యశాఖ ఉన్నతాధికారులకు ప్రశంస పత్రాలను ప్రముఖుల చేతుల మీదుగా అందజేశారు.ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌లో వివిధ రకాల చేపల వంటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలో మత్స్యకారుల పట్ల ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై చర్చించడంతో పాటు వారి అభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమం మత్స్యకార వర్గాల ఆత్మవిశ్వాసాన్ని పెంచడంలో కీలకంగా మారిందని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు.

## ఊషన్నపల్లి పాఠశాలకు ఫ్యాన్ల వితరణ.



ప్రజా గొంతుక న్యూస్/కాల్వశ్రీరాంపూర్

కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఆ గ్రామానికి చెందిన ముస్కు శ్రీనివాస్ అనే బ్యాంకు ఉద్యోగి 3 ఫ్యాన్లను అందజేశారు. గురువారం ఆయన ముస్కు సతీష్, ముస్కు మధుకర్, ముస్కు తిరుపతిలతో కలిసి పాఠశాలకు విచ్చేసి ఫ్యాన్లను విరాళంగా అందజేశారు. పాఠశాలకు ఫ్యాన్లు అవసరం ఉన్నాయని స్థానికులు ముస్కు సతీష్ ముస్కు మధుకర్లకు ప్రధానోపాధ్యాయులు తెలియజేయడంతో స్పందించిన వారు తమ దగ్గర బంధువైన ముస్కు శ్రీనివాస్ ద్వారా ఈ ఫ్యాన్లు ఇప్పించారు. పాఠశాలకు ఫ్యాన్లు అందజేసిన దాత శ్రీనివాస్ అందుకు సహకరించిన సతీష్, మధుకర్ల కు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్ లు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి, పిల్లల సర్వతోముఖాభివృద్ధికి గ్రామస్తులు, దాతలు పలువురు ఆర్థికంగా, వస్తురూపెనా సహాయం చేయాలని కోరారు. ప్రజల భాగస్వామ్యం తోటే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దాత ముస్కు శ్రీనివాస్, సతీష్ మధుకర్, తిరుపతి, ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్, కొంకటి శ్రీవాణి, పలువురు పాల్గొన్నారు.



## ఓదెల మండలంలో ఘనంగా ప్రపంచ మత్స కార్మిక దినోత్సవ వేడుకలు...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల మండలంలోని 11 మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు తమ తమ కార్యాలయాల వద్ద మత్స్య పారిశ్రామిక శాఖ సంఘం జెండాలను ఎగరవేశారు ఈ సందర్భంగా పలువురు మత్స్య కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ,,ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవం జరుపుకోవాడం ఎంతో ఆనందంగా ఉందని మత్స్య సంపదను పెంపొందించాల్సిన బాధ్యత ముదిరాజు కులస్తులందరిపై ఉందని గుర్తు చేశారు, మరియు ముదిరాజ్ కులస్తులను బి సి డి. నుండి బి సి ఎ వర్గీకరణకు మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, మరియు మత్స్య కార్మికులకు చెరువులలో చేపలు పట్టుకునేందుకు వీలుగా రాయితీపై వలలు ద్విచక్ర వాహనాలు మరియు ఫోర్ వీల్స్ వెహికల్స్ ని తెప్పలను అందించాలని కోరారు, ఈ కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్లు చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ రాయల రాజేశం ముదిరాజ్ మండల ముదిరాజ్ సంఘం నాయకులు ఈ సురేష్ ముదిరాజ్ ఓదెల సంఘ అధ్యక్షులు మంద కొమురయ్య పో సంఘం అధ్యక్షులు పిట్టల అంజయ్య. ముదిరాజ్ బండారి రాము ముదిరాజ్ సోప్పరి సంపత్ ముదిరాజ్ పల్లె కుమార్ ముదిరాజ్ అక్కల సుధాకర్ ముదిరాజ్ పిట్టల సత్యనారాయణ ముదిరాజ్ పిట్టల సదయ్య ముదిరాజ్ సిలువేరు రాజేందర్ ముదిరాజ్ మరియు బండారి పోచారం మారలేని రాజేందర్ రెడ్డి జంపయ్య తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



## మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

దుమ్ముగూడెం మండలం లక్ష్మినగరం గ్రామం నందు ప్రాథమిక పాఠశాల లో గురువారం మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ జనవిజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ కోఆర్డినేటర్ ఏజే ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని 13 ఉన్నత పాఠశాలల్లో ఈనెల 7వ తేదీన నిర్వహించిన పాఠశాల స్థాయి టెస్టులో ఉత్తీర్ణులైన వారికి మండల స్థాయి పోటీ నిర్వహించారు. గురువారం నిర్వహించిన మండల స్థాయి పోటీల్లో 25 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి బహుమతి జెడ్పిఎస్ హెచ్ పర్ణశాల విద్యార్థులు, రెండవ బహుమతి ఏ జి హెచ్ ఎస్ కె రేగుబల్లి విద్యార్థులు, మూడవ బహుమతి బిసి గురుకులం విద్యార్థులు గెలుపొందారు. తెలుగు మీడియం విభాగం ఎస్ ఎన్ ఎ యం జిల్లా పరిషత్ పాఠశాల నరసాపురం వారు మొదటి బహుమతి పొందారు. మండల స్థాయిలో విజేతగా నిలిచి వారు ఈ నెల 28 న జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని కో ఆర్డినేటర్ ప్రభాకర్ చెప్పారు.జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు దుమ్మగూడెం మండలం తహసిల్దార్ అశోక్ కుమార్ గారు పాల్గొని వారికి సర్టిఫికెట్లు బహుమతులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎం అశోక్ కుమార్ తో పాటుగా ఉపాధ్యాయులు, లక్ష్మీ నగరం గ్రామ పెద్దలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మత్స్యకారుల అవతరణ దినోత్సవం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ప్రపంచం మాత్సాకారుల అవతరణ దినోత్సవం సందర్భంగా బచ్చన్నపేట మండలంలోని రామచందరపురం గ్రామంలో ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు గట్టయ్యా పాల్గొని గ్రామ శాఖా అధ్యక్షులు మధుతో కలసి నూతన గద్దె మరియు జండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో, ఉప అధ్యక్షులు మల్లేషం సభ్యులు రవి, వెంకయ్య, అంజి, సతీష్, రాములు, కనకయ్య,చంద్రమౌళి, అంజయ్య, వెంకటయ్య, కర్ణాకర్, కిషన్, నరసయ్య, సత్తయ్య, సిద్దుమల్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరికి కళ్ళు ప్రధానమైనవి - రోటరీ క్లబ్ వక్తలు

ప్రజా గొంతుక డెస్క్ పల్నాడు జిల్లా నరసరావుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ రామలింగారెడ్డి మాక్స్ విజన్ వారి సహకారంతో ఉచితకంటి పరీక్షలు నాలుగో రోజు గురువారం ప్రకాష్ నగర్ శ్రీ తిలక్ మున్సిపల్ హై స్కూల్ లో నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులకు ముఖ్య అతిథులుగా రొటీరియన్ కపిలవాయి రమేష్ చంద్ర దత్తు, కొత్తూరీ శ్రీనివాసరావు, మురారి శెట్టి వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ గవర్నర్ మేళ్లచెరువు సుమిత్ర కుమార్, రోటరీ క్లబ్ అధ్యక్షులు కపిలవాయి రాజేంద్రప్రసాద్, సెక్రెటరీ సాతులూరి శివకుమార్, రోటరీ క్లబ్ పబ్లిక్ ఇమేజ్ డైరెక్టర్ ఎస్.కె. జిలాని మాలిక్, రోటరీ డైరెక్టర్ పోటు అచ్యుత్, మున్సిపల్ బాలికొన్నత పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం. బి నిర్మల భాయి, తిలక్ స్కూల్ హెచ్ఎం కె ఎస్ నరసింహారావు, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కళ్ళు ముఖ్యమైనవి అని, మెడికల్ క్యాంపులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థులు ఎప్పటికప్పుడు ఆరోగ్యపరీక్షలను నిర్వహించడం ద్వారా ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవచ్చున్నారు. ఈ నాలుగు రోజుల్లో షుమారు పదహారు వందల మంది పైన ఆయా పాఠశాలల విద్యార్థిని,విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బందికి ఉచిత కంటి పరీక్షలు చేయడం జరిగిందని, ఈ కంటి వైద్య శిబిరం షుమారు ఐదు వేల మంది మంది పైగా విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు చేయటానికి ఏర్పాట్లు చేశామని రోటరీ సభ్యులు తెలిపారు,అలాగే విద్యార్థులతో పాటు, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు కూడా కంటి పరీక్షలు చూపించుకునే విధంగా క్యాంప్ లు ఏర్పాట్లు చేశామని రోటరీ సభ్యులు పేర్కొన్నారు.





# రైతుకు అండగా సంయుక్త కిసాన్ మోర్చా

నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలి గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజుల అమలు చేయాలి 26న కలెక్టరేట్ల ముట్టడిల విజయవంతం చేయ్యాలి



ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి )నవంబర్ 21 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా( లక్ష్మీదేవిపల్లి )కొత్తగూడెంలోని స్థానిక శేషగిరి భవన్ నందు గురువారం నాడు సంయుక్త కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ల జాయింట్ ప్లాట్ ఫామ్ గా ఏర్పడి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల రైతు నాయకులు మాట్లాడుతూ. మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్ ల వలన కనీస వేతనం ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, ఎనిమిది గంటల పని దినం హక్కులు వంటి హామీలను రద్దు చేస్తున్నారన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మిక సంఘాలు కొన్ని సంవత్సరాలుగా పోరాడుతున్నాయని గుర్తు చేశారు.బిజెపి ప్రభుత్వం రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఏడాది నుండి పలు రైతు సంఘాలు పోరాటాలు నిర్వహిస్తున్నాయని చెప్పారు. ఇండియన్ కౌన్సిల్ అగ్రికల్చరల్ రీసెర్చ్ పలు మల్టీ నేషనల్ కార్పొరేట్లతో వ్యవసాయ పరిశోధనల కోసం అనేక ఒప్పందాలు కుదుర్చుకుంది. ప్రభుత్వ రంగంలో ఎఫ్సీఐ సెంట్రల్ వేర్ హౌస్ కార్పొరేషన్ మార్కెట్ యార్డులను అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ కంపెనీలకు అద్దెకివ్వడం సరికాదన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర పాలకులు నాలుగు లేబర్ కోడ్ లాగా మార్చి అమలు చేయటానికి పూనుకుందన్నారు. వేతనాల కోడ్ చట్టంతో కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానాన్ని తుంగలో తొక్కిందని చెప్పారు. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాలలో మరింత పెంచి దోపిడీకి హద్దు పద్దు లేకుండా బిజెపి ప్రభుత్వం చేసిందన్నారు. సుమారు 40 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులు ఈ లేబర్ కోడ్ లతో బానిసత్వంలోకి నెట్టబడ్డారని చెప్పారు. ఆహారము ఆరోగ్యము విద్య ఉపాధి ఉద్యోగం వంటి ప్రధాన హక్కులను కేంద్ర ప్రభుత్వం తమ జాబితా నుంచే తొలగించిందని అన్నారు. 13 నెలలపాటు నిరంతరంగా సాగిన రైతాంగ ఉద్యమం ప్రభావం వల్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవడం జరిగిందన్నారు. ఈనెల 23న కొత్తగూడెం పట్టణంలో బైకు ర్యాలీ, 26న కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య రైతు సంఘాల నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, అన్నవరపు సత్యనారాయణ, బి ప్రసాద్ యాకూబ్ షా వలి సారంగపాణి రామ్ సింగ్ వీరన్న మల్లికార్జున్, ఊక్లా, రామ్మూర్తి నాయుని రాజు కల్లూరి కిషోర్ దుబ్బాకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఇల్లు కుటీర పరిశ్రమ కావాలని ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా ఆర్థిక సాధికారితకు కృషి చేస్తుందని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు అన్నారు.

సంగెం మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న గిరిజన బాలుర వసతి గృహన్ని మహిళల ఆర్థిక సాధికారత విహబ్ సీఈఓ శ్రీమతి సీత పళచోళ్ల తో పాటు వారి బృందం గురువారం సందర్శించారు.వసతి గృహాన్ని కలియ తిరిగి వారు పరిశీలించారు



ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:సంగెం మండల కేంద్రానికి విచ్చేసిన మహిళల ఆర్థిక సాధికారత విహబ్ సీఈఓ శ్రీమతి సీత పళచోళ్ల తో పాటు వారి బృందానికి మండల సమైక్య నాయకులు స్వాగతం పలుకి పుష్పగుచ్ఛం అందించి శాల్వా కప్పి సత్కరించారుఅనంతరం మండల కేంద్రంలోని శాంతి మండల సమైక్య కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు మాట్లాడుతూ.మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం ద్వారా వారి కుటుంబాలు అభివృద్ధి చెందడమేకాక సామాజికాభివృద్ధి సాధ్యమని అన్నారుప్రతి ఇల్లు కుటీర పరిశ్రమ కావాలని ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి గారి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా ఆర్థిక సాధికారితకు కృషి చేస్తుందని అన్నారుఉన్న వనరులను ఉపయోగించుకొని మహిళల భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని అందుకు మహిళల భాగస్వామ్యం అవసరమని అన్నారు.సంగెం,గీసుకొండ మండలాలకు ఒకటి,ఆత్మకూర్, దామెర మండలాలకు ఒకటి మహిళా ఆర్థిక సాధికారిక సెంటర్ కావాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ శ్రీధర్ భాబు గారిని అడిగిన వెంటనే ఆ శాఖా సీఈఓ శ్రీమతి సీత గారితో పాటు వారి టీం ను పంపి పరిశీలనకు రావడం పట్ల మంత్రి శ్రీధర్ బాబు గారికి ఎంఎల్ఏ కృతజ్ఞతలు తెలిపారుమహిళల ఆర్థిక సాధికారత విహబ్ సీఈఓ శ్రీమతి సీత పళచోళ్ల గారు మాట్లాడుతూ..మహిళలు ముందుకు వెళితే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేలా తమ సంస్థ కృషి చేస్తుందని అన్నారు స్కిల్ డెవలప్మెంట్ తో పాటు ప్రభుత్వ పరంగా మహిళలకు అందిస్తున్న పథకాలను పట్ల మహిళలకు అవగాహన పెంచడంతోపాటు మార్కెటింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చి మహిళలు ఆర్థికంగా ఎదిగేలా కృషి చేస్తామని అన్నారు ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారి విజన్ చాలా బాగుందని పట్టుదలతో పని చేసే మంచి నాయకుడు ఉండడం ఈ ప్రాంత మహిళల అదృష్టం అని అన్నారు


# ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరికీ క్యాడర్ ఫిక్సేషన్ మరియు బేసిక్ పే అమలు చేయాలని ఎన్ హెచ్ ఎం రాష్ట ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్.హెచ్.ఎం) కు చెందిన అల్ క్యాడర్స్ ఉద్యోగులకు క్యాడర్స్ ఫిక్సేషన్ చేసి, బేసిక్ వేతనం నవంబర్ 23వ తేదీ లోపు జీవో రిలీజ్ చేయాలనీ ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా పత్రిక ప్రకటనలో కోరారు. జాతీయ ఆరోగ్య మిషన్లో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ వైద్యులను రెగ్యులర్ చేసిన విధంగానే మిగతా ఉద్యోగులను రెగ్యులర్ ఉద్యోగుల యొక్క బేసిక్ వేతనం అనగా సమాన పనికి సమాన వేతనం 2016 సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ ఎం ఆల్. క్యాడర్స్ ఉద్యోగులకు క్యాడర్స్ ఫిక్సేషన్ చేసి, బేసిక్ వేతనం అమలు చేయాలని గతంలో పోయిన నెల అక్టోబర్16 న మహా ధర్నా చేసి కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కానీ ఎలాంటి స్పందన కమిషనర్ నుంచి రాకపోవడం వల్ల భవిష్యత్ కార్యాచరణ త్వరలో ప్రకటించబోతున్నామునీ మీడియా ప్రకటనలో తెలియజేశారు. త్వరలో ఉద్యోగ సంఘాలతో కలిసి కార్యచరణ దిశా దశ తెలియజేస్తామని చెప్పారు.. ఎన్ హెచ్ ఎం అల్ క్యాడర్స్ ఉద్యోగులకు వేతనాలు పెంచాలని, అనేక సంవత్సరాలుగా సేవలందిస్తున్న జాతీయ ఆరోగ్య మిషన్ ఆల్ క్యాడర్స్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని , ఉద్యోగితోపాటు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని, వైద్య ఆరోగ్యశాఖలో ఉన్న ఖాళీలలో ఎన్ .హెచ్.ఎం. ఉద్యోగులను క్యాడర్ వైస్ గా విలీనం చేయాలని, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, ప్రతినెల 1వ తేదీన ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని, జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులందరికీ వెయిటేజ్ ఇవ్వాలని అది కూడా 20 నుంచి 30 కి పెంచాలని డిమాండ్ చేయడం జరిగింది,సంవత్సరానికి ప్రతి ఒక్కరికి 35 క్యాజువల్ లీవ్స్ మంజూరు చేయాలని, ఎన్ హెచ్ ఎం ఉద్యోగి మరణించినట్లయితే వారి కుటుంబంలో ఒకరికి అర్హతను బట్టి ఉద్యోగం ఇవ్వాలని, 65 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి రిటైర్మెంట్ ప్రకటించి వారికి నెలకు పెన్షన్ 25 వేల రూపాయలు ఇవ్వాలి, దేశంలో పలు రాష్ట్రాలలో ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేశారు. జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులను పలు రాష్ట్రాల్లో రెగ్యులరైజేషన్ చేసిన రాష్ట్రాలు హర్యానా, మణిపూర్, హిమాచల్ ప్రదేశ్ , మహారాష్ట్ర , ఒడిస్సా చేశారు. అదే మాదిరిగా ఎన్ హెచ్ ఎం అల్ క్యాడర్స్ ఉద్యోగులను తెలంగాణ రాష్ట్రంలో కూడా రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము. నవంబర్ 16 తేదీలోపు చేస్తానని కమిషనర్ హామీ మేరకు ఒక నెల మీద పది రోజులు సమ్మె వాయిదా వేయడం జరిగింది. ఈనెల నవంబర్ 23వ తేదీ లోపు ప్రభుత్వాధికారులు వెంటనే క్యాడర్ ఫిక్సేషన్, బేసిక్ పే వేతనాలు జీవోను విడుదల చేయకుంటే ఉద్యోగులందరూ ప్రతి జిల్లాలో డిస్టిక్ కలెక్టరేట్ ముందట (లేదా)డి.ఎం. అండ్.హెచ్.ఓ కార్యాలయం ముందట తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలలో సమ్మెలో పాల్గొంటామని సమావేశంలో తెలియజేయడం జరిగింది.

# బై-పాస్ రోడ్డు రద్దు చేయాలి




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లాలోని బచ్చన్నపేట గ్రామంలో బై-పాస్ రోడ్డు రద్దుచేసి 150 కుటుంబాలను కాపాడాలని బచ్చన్నపేట మండల కేంద్రంలో బైపాస్ బాధితులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రతిపాదిత బై-పాస్ రోడ్డు గ్రామాన్ని దాటవేయడానికి బదులుగా బై-పాస్ నిర్వచనానికి విరుద్ధంగా గ్రామాన్ని రెండు భాగాలుగా విభజిస్తుంది. ఇట్టి విభజన గ్రామస్థులకు నిత్యావసర సేవలను అందించే మండల రెవెన్యు మరియు మండల పరిషత్ కార్యాలయాలను, మార్కెట్ యార్డును రహదారికి ఒక వైపున - పాఠశాలలు, గ్రామ పంచాయతి కార్యాలయము, రక్షక భట నిలయము, ప్రభుత్వ ఆసుపత్రి, లోకల్ మార్కెట్ రహదారికి మరో వైపున ఉంచుతుంది. తద్వారా గ్రామస్థులు వాటిని చేరుకోవడానికి రద్దీగా ఉండే జాతీయ రహదారిని దాటవలసిరావడం ప్రమాదకరము అన్నారు. గత పాలకులు వారి ప్రయోజనాల కోసం బైపాస్ ను ఏర్పాటు చేయడానికి ప్రయత్నించారని కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు ఇట్టి విషయాన్ని గ్రహించి భవిష్యత్ అవసరాల దృష్ట్యా బచ్చన్నపేట గ్రామానికి సురక్షితమైన, స్థిరమైన మరియు అసలు సిసలైన బైపాస్ ఏర్పాటు చేయాలని కోరారు. అందులో నిరుపేద కుటుంబానికి చెందిన 150 కుటుంబాలు అప్పులు చేసి కుటుంబం కోసం ప్లాట్లు కొనుకోవడం జరిగిందని, ప్రభుత్వం నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని బైపాస్ ను రూటు మళ్ళించాలని కోరారు.

